RNI No : TELTEL/2022/85167

పద్మక్రాంతి

(వాస్తవాలు వెలుగులోకి)

తెలుగు దినపత్రిక

సంపుటి : 03 సంచిక : 239 రంగారెడ్డి ఎడిటర్ : గంజి వెంకటేశ్ బుధవారం , ఆగష్టు 20, 2025 పేజీలు : 8 వెల: 3 రూ.

Volume: 03 Issue :239 Rangareddy Editor: Ganji Venkatesh Wednesesday, August 20, 2025 Pages:8 Price: 3/-

యూరియా రాజకీయంపై తెలంగాణ ఎంపిల ఆందోళన

- పార్లమెంట్ ముందు నిరసన ప్రదర్శన

న్యూఢిల్లీ,ఆగస్ట్19(పద్మక్రాంతి): తెలంగాణ రైతాంగం ఎదుర్కొంటున్న యూరియా సమస్యను పరిష్కరించాలంటూ పార్లమెంట్ ఆవరణలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఎంపీలు ఆందోళనకు దిగారు. వారితోపాటు- కాంగ్రెస్ అగ్ర నాయకురాలు ప్రియాంకగాంధీ నిరసనలో పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రైతులపై వివక్ష చూపిస్తోందని ఆరోపించారు. తెలంగాణకు న్యాయంగా దక్కాల్సిన యూరియాను సరఫరా చేయకుండా తెలంగాణ రైతాంగాన్ని ఇబ్బంది పెడుతున్నారని ఎంపీలు మండిపడ్డారు. యూరియాను భాజపా పాలిత రాష్ట్రాలకు దారి మళ్లిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ ఆరోపించింది.

యూరియా పంపిణీ విషయంలో కేంద్ర ప్రభుత్వం తెలంగాణపై వివక్ష చూపుతోందని విమర్శించారు కాంగ్రెస్ ఎంపీలు. మంగళవారం పార్లమెంటు ఆవరణలో యూరియా కొరతపై మాట్లాడారు. బీజేపీ పాలిత

3 లో



ప్రధానితో చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీ భేటీ

- ఇరు దేశాల మధ్య సంబంధాలపై చర్చ
- సానుకూల సమావేశంగా ప్రధాని మోడీ వెల్లడి

న్యూఢిల్లీ,ఆగస్టు19(పద్మక్రాంతి): భారత్-చైనా సంబంధాలలో ఒక ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. భారత్, చైనా మధ్య సంబంధాలు స్థిరమైన పురోగతిని సాధించాయని ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. గత ఏడాది రష్యాలోని కజాన్‌లో చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో తన భేటీ- అనంతరం పరిస్థితుల్లో సానుకూల మార్పు వచ్చిందన్నారు.

3 లో

40 అంతస్థుల భారీ రాకెట్ నిర్మాణం

- ఇస్రో ఛైర్మన్ నారాయణన్ వెల్లడి

హైదరాబాద్,ఆగస్టు19(పద్మక్రాంతి): భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో కీలక ముందడుగు వేసేందుకు సన్నాహాలు చేస్తోంది. ఏకంగా 40 అంతస్తుల భవనమంత భారీ రాకెట్ నిర్మించే పనిలో నిమగ్నమైనట్లు- ఆ సంస్థ ఛైర్మన్ వి.నారాయణన్ వెల్లడించారు. హైదరాబాద్‌లోని ఉస్మానియా విశ్వవిద్యాలయ స్నాతకోత్సవం లో ఆయన మాట్లాడుతూ ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ ఏడాది

3 లో

బెట్టింగ్ యాప్‌లకు ముకుతాడు

- ఆన్‌లైన్ గేమింగ్ బిల్లుకు కేబినేట్ ఆమోదం
- నేడు పార్లమెంట్‌ముందుకు బిల్లు వచ్చే అవకాశం
- కోటా-బురిడీలో గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ నిర్మాణం
- కటక్-భువనేశ్వర్ 6 లేన్ల రింగ్ రోడ్డు నిర్మాణానికి ఓకే
- కేంద్ర కేబినేట్ పలు కీలక నిర్ణయాలు

న్యూఢిల్లీ,ఆగస్ట్19(పద్మక్రాంతి): ఆన్‌లైన్ బెట్టింగ్‌ను అరికట్టే దిశగా కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. ఆన్‌లైన్‌లో బెట్టింగ్‌ను నేరంగా పరిగణిస్తూ 'ఆన్‌లైన్ గేమింగ్ బిల్లు'ను తీసుకురాబోతోంది. దీనికి ప్రధాని మోదీ నేతృత్వంలో మంగళవారం జరిగిన

3 లో

తెలంగాణ రైతులకు అన్యాయం చేయొద్దు

- తక్షణం యూరియా కోటా విడుదల చేయండి
- కేంద్రానికి సిఎం రేవంత్ రెడ్డి వినతి

హైదరాబాద్,ఆగస్టు19(పద్మక్రాంతి): తెలంగాణ రైతాంగానికి అవసరం మేరకు యూరియాను తక్షణం సరఫరా చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. తెలంగాణపై వివక్ష చూపించొద్దని అన్నారు. కేటాయించిన వాటా మేరకు రాష్ట్రానికి యూరియా సరఫరా చేయకపోవడంతో తలెత్తుతున్న సమస్యలను తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలు కేంద్ర మంత్రులకు వివరించిన విషయాన్ని సీఎం గుర్తు చేశారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో తెలంగాణ రాష్ట్రానికి 8.30 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను కేటాయించినప్పటికీ, ఇప్పటివరకు 5.32 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే సరఫరా చేయడం వల్ల ఇబ్బందులు రైతాంగానికి తలెత్తాయని పేర్కొన్నారు. ఈ విషయంలో పార్లమెంట్ సభ్యులు కేంద్ర ఎరువులు, రసాయనాల శాఖ మంత్రి జేపీ నడ్డాకి సమర్పించిన వినతిపత్రంలో పేర్కొన్నారు. యూరియా సరఫరా విషయంలో సీఎం రేవంత్ స్వయంగా కేంద్ర మంత్రికి వివరించడమే కాకుండా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పలు దఫాలుగా లేఖలు రాసిన విషయాన్ని ప్రస్తావించారు. కానీ రాష్ట్ర అవసరాల మేరకు యూరియా సరఫరా చేయకుండా కేంద్రం వివక్ష చూపుతోందని అన్నారు. రైతుల సమస్యలపై పార్లమెంట్ వేదికగా ఎంపీలు ఆందోళన సాగిస్తున్నప్పటికీ కోటా మేరకు యూరియా విడుదల చేయకుండా నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారని ఆక్షేపించారు. అవసరమైన మేరకు తక్షణం యూరియా సరఫరా చేయాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు.

తెలుగు వాడిని ఉపరాష్ట్రపతిగా ఎన్నుకుందాం

- పార్టీలకతీతంగా ఎన్టీఆర్ స్ఫూర్తితో ఓటేద్దాం
- రాజ్యాంగ పరిరక్షణకు ఈ ఎన్నిక ఎంతో ముఖ్యం
- తెలుగు రాష్ట్రాల పార్టీల నేతలకు సిఎం రేవంత్ వినతి

హైదరాబాద్,ఆగస్టు19(పద్మక్రాంతి): పార్టీలకు అతీతంగా తెలుగువాడైన జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డిని ఉపరాష్ట్రపతిగా ఎన్నుకోవాలని సిఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఆయనను కాంగ్రెస్ అభ్యర్థిగా ఎంపిక చేయలేదని,

మిగతా 3 లో

హైదరాబాద్ బ్రాండ్‌కు తగ్గట్లుగా గణేశ్ ఉత్సవాలు

- ఉత్సవాలు..ఊరేగింపులకు.. నిమజ్జనాలకు భారీగా ఏర్పాట్లు
- ప్రజలు, ఉత్సవ సమితి సంఘాలు పూర్తిగా సహకరించాలి
- సమీక్షా సమావేశంలో మంత్రి పొన్నం విజ్ఞప్తి

హైదరాబాద్,ఆగస్టు19(పద్మక్రాంతి): హైదరాబాద్ సహా ఉమ్మడి రంగారెడ్డి జిల్లాల్లో రానున్న గణేష్ ఉత్సవాలను తెలంగాణ, హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ పెంచేలా వైభవోపేతంగా నిర్వహిస్తామని రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణాశాఖ, జిల్లా ఇంచార్జీ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. హైదరాబాద్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లాల గణేష్ ఉత్సవాలు-2025 ఏర్పాట్ల పై ఎంసిఆర్ హెచ్ఆర్ డి లో రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధ్యక్షతన సమన్వయ సన్నాహక సమావేశం నిర్వహించారు. సమావేశంలో

మిగతా 3 లో

భవిష్యత్ అంతా హార్టికల్చర్‌దే

- శ్రమిస్తే ఐటి రంగంకన్నా మిన్నగా ఉద్యోగాలు
- వ్యవసాయశాఖమంత్రి తుమ్మల నాగేశ్వరరావు

హైదరాబాద్,ఆగస్టు19(పద్మక్రాంతి): కొండా లక్ష్మణ్ బాపూజీ హార్టికల్చర్ యూనివర్సిటీలో అక్షయ డైనింగ్ హాలును మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రారంభించారు. భారతదేశంలోనే

3 లో

విద్యా ఉద్యోగాల్లోనే రిజర్వేషన్లు

- రాజకీయ రిజర్వేషన్ల అవసరం లేదు
- ఉద్యోగులకు జీతాలు కూడా చెల్లించడం లేదు
- కాంగ్రెస్, బిఆర్ఎస్‌లకు బిజెపి ప్రత్యామ్నాయం
- వికారాబాద్ పర్యటనలో బిజెపి అధ్యక్షుడు రాంచంద్రరావు

వికారాబాద్,ఆగస్టు19(పద్మక్రాంతి): కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగులను సైతం మోసం చేస్తోందని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు ఆరోపించారు. రాబోయే ఏ ఎన్నికలు అయినా బీజేపీ అభ్యర్థులే గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం వికారాబాద్ జిల్లాలో పర్యటించారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడుగా ఎన్నికైన తర్వాత మొదటిసారి వికారాబాద్ జిల్లాకు రాంచందర్ రావు వచ్చారు.

జిల్లా పార్టీ అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో రాంచందర్ రావుకు ఘనస్వాగతం పలికారు. ఆయనను బీజేపీ శ్రేణులు గజమాలతో సన్మానించారు. తేజ ఫంక్షన్ హాల్లో కార్యకర్తల సమావేశంలో పాల్గొని రాంచందర్ రావు ప్రసంగించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు పార్టీలు ప్రజలను మోసం చేశాయని రాంచందర్ రావు ధ్వజమెత్తారు. విద్య, ఉద్యోగాల్లో మాత్రమే రిజర్వేషన్లు ఉండాలని..

మిగతా 3 లో

తక్షణమే కేబుల్ వైర్లు కట్ చేయండి

- ప్రమాదకారక కేబుళ్లను లేకుండా చూడాలి
- అధికారులకు డిప్యూటి సిఎం భట్టి ఆదేశం

హైదరాబాద్,ఆగస్టు19(పద్మక్రాంతి): విద్యుత్ స్తంభాలపై కేబుల్ వైర్లను యుద్ధప్రాతిపదికన తొలగించాలని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. ఇటీవల రాష్ట్రంలో పలుచోట్ల టీవీ, ఇంటర్నెట్ కేబుళ్ల (వైర్లు) ఏర్పాటులో నిర్లక్ష్యంతో విద్యుత్ ప్రమాదాలు చోటుచేసుకున్నాయి. తాజాగా హైదరాబాద్ రామంతాపూర్‌లో ఐదుగురి మృతికి రోడ్డుకు అడ్డంగా లాగిన కేబుల్ తెగి విద్యుత్‌లైనుపై పడటమే కారణమని విద్యుత్ పంపిణీ సంస్థ (డిస్కం) అధికారులు ప్రభుత్వానికి నివేదిక ఇచ్చారు. దీంతో మంగళవారం విద్యుత్ శాఖ ఉన్నతాధికారులతో భట్టి సమీక్షా నిర్వహించారు. అనుమతులు లేకుండా ఎలాంటి విద్యుత్ కనెక్షన్లు ఉన్నా వెంటనే తొలగించాలన్నారు. కేబుల్ వైర్లు తొలగింపునకు ఏడాది సమయం ఇచ్చినా ఆపరేటర్లు స్పందించలేదన్నారు. వారి నిర్లక్ష్యం వల్ల ప్రజల ప్రాణాలు పోతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో అధికారులతో సమీక్షించిన భట్టి వరుస ఘటనలపై ఆందోళన వ్యక్తం చేశారు. ప్రమాదాలకు కారకంగా ఉన్న కేబుల్ వైర్లను కట్ చేయాలన్నారు.

తెలంగాణ కోటా యూరియాను ఇవ్వండి

- రైతులను ఇబ్బందులు పడకుండా చూడండి
- బిజెపి, బిఆర్ఎస్ కుట్రలు మానితే మంచిది
- పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్

హైదరాబాద్,ఆగస్టు19(పద్మక్రాంతి): తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన యూరియా ఇవ్వకుండా కేంద్రం దోబూచులాడుతోందని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ మండిపడ్డారు. తద్వారా తెలంగాణ

3 లో

కాళేశ్వరం కమిషన్‌పై హైకోర్టులో సవాల్

- నివేదికపై స్టే ఇవ్వాలని కెసిఆర్, హరీష్ రావు పిటిషన్లు
- త్వరలో అసెంబ్లీలో చర్చకు రానున్న సమయంలో పిటిషన్లు
- హైకోర్టుకు ఎక్కడంతో మరోమారు కాళేశ్వరంపై సర్వత్రా చర్చ

హైదరాబాద్,ఆగస్టు19(పద్మక్రాంతి): కాళేశ్వరంపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదికను సవాల్ చేస్తూ మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ప్రస్తుతం ఈ పిటిషన్ హైకోర్టు రిజిస్ట్రీ పరిశీలనలో ఉంది. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌కు విచారణ అర్హత లేదని, కమిషన్ నివేదికను కొట్టివేయాలని కోరారు. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ తమ విజ్ఞప్తులను పరిగణనలోకి తీసుకోలేదని పిటిషన్‌లో పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ పీసీ ఘోష్ ఛైర్మన్‌గా జ్యుడిషియల్ కమిషన్‌ను రాష్ట్ర ప్రభుత్వం విచారణకు నియమించింది. దాదాపు 16 నెలలు ఘోష్ కమిషన్.. నాటి ముఖ్యమంత్రి, అప్పటి సాగునీటి, ఆర్థిక మంత్రులు.. ఐఏఎస్, ఇంజినీరింగ్ అధికారులు, నిర్మాణ సంస్థలు, ప్రజాసంఘాలు, పాత్రికేయులు, ముందుకొచ్చిన ప్రజల నుంచి సమాచారాన్ని సేకరించింది. కేసీఆర్, హరీశ్‌రావు, ఈటలను ప్రశ్నించి... వారి వివరణను విశ్లేషించింది. గత నెల 31వ తేదీన నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి అందజేసింది. కమిషన్ నివేదికను మంత్రివర్గం ఆమోదించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో కాళేశ్వరం కమిషన్ రిపోర్టుపై హైకోర్టుకు

మిగతా 3 లో

ఒక్క ఫొటో వెయ్యి భావాలకు సమానం

ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా పురస్కారాలు

- ఫోటో జర్నలిస్టుల సంక్షేమానికి కృషి: మంత్రి పొంగులేటి

హైదరాబాద్,ఆగస్టు19(పద్మక్రాంతి): ఒక్క ఫోటో వెయ్యి భావాలను తెలియచేస్తుందని, రాష్ట్రంలో ఫోటోజర్నలిస్టుల సంక్షేమానికి వారిలో ప్రొఫెషనలిజం పెంపొందించేందుకు చర్యలు చేపడుతామని రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ నిర్వహించిన ఫోటోగ్రఫీ పోటీలలో విజేతలకు నేడు బహుమతి, నగదు పురస్కారం అందించే కార్యక్రమానికి మంత్రి పొంగులేటి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు, మీడియా అకాడమీ ఛైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, సమాచారశాఖ

మిగతా 3 లో

RNI No : TELTEL/2022/85167
పద్మక్రాంతి
తెలుగు దినపత్రిక

సంపాదకీయం

కేంద్రం యూరియా రాజకీయం !

యూరియా కొరత,సరఫరాపై కేంద్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. బిజెపినేతలు కూడా సమస్యను పరిష్కరించేందుకు సాయం చేయకుండా ఎదురుదాడి చేస్తున్నారు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో రైతులు పొలాలు వదిలి క్యూలో నిలబడి పోరాటం చేస్తున్నారు. చాలాకాలం తరవాత మళ్లీ యూరియా కోసం క్యూలు కడుతున్నారు. ఇది స్థానిక బిజెపి నేతలకు కనిపించక పోవడం దారుణం. సమస్యలను తెలుసుకుని వారధిగా నిలవాల్సిన స్థానిక బిజెపి నేతలు రాజకీయ విమర్శలకు ప్రాధాన్యం ఇస్తున్నారు. వీరు ప్రజలకోసం పాలిస్తున్నారా లేక,విపక్ష పార్టీలను వేధించేందుకు పాలిస్తున్నారా అన్న అనుమానం కలుగుతోంది. పార్లమెంట్ వేదికగా ఆందోళన చేస్తున్నా పట్టించుకోక పోవడం రైతుల పట్ల తీవ్ర నిర్లక్ష్యంగానే చూడాలి.

యూరియా కోసం పార్లమెంట్ ఎదుట రైతులు ఆందోళన చేస్తున్నా పట్టించుకోని కేంద్రం తీరు క్షంతవ్యం కాదు. ఇది రైతులను మోసించడమే తప్ప మరోటి కాదు. వ్యవసాయరంగంపై సరైన అవగాహన లేని పాలకుల తీరుకారణంగా రైతులు ఆందోళన చెందుతున్నారు. యూరియా ఎంత ఇచ్చాం..ఎంత అవసరం అన్నది కూడా తెలియకుండా విమర్శలతో కాలం గడిపితే నష్టపోయేది రైతులే అని తెలుసుకోవాలి. రైతులకు అసవరమైన ఎరువులు,పురుగుమందులు, విత్తనాల కోసం రోడ్డెక్కకుండా చూడడం ప్రథమం. ఇవి కూడా చేయకుండా కల్లబొల్లి కబుర్లతో కాలం గడిపస్తున్నారు. ప్రకృతి సేద్యం, సేంద్రియ సాగు, జీవ ఎరువుల ముసుగులో రాష్ట్రాల ఎరువుల కేటాయింపులకు కోతలు విధించిందని ఆరోపిస్తున్నారు. ఏటేటా ఐదు నుంచి పది శాతం ఎరువుల వినియోగం పెరుగుతున్నది. దీనిని తగ్గించడానికి ముందు కార్యాచరణ అవసరం. రైతుల్లో చైతన్యం తీసుకుని రావాలి. అలాగే రైతులకు అవసరమైన సేంద్రియ ఎరువులను సిద్దం చేయాలి. అలాగే సేంద్రియ ఎరువుల ఉత్పత్తిని పెద్ద ఎత్తున చేపట్టాలి. ఇవేవీ చేయకుండా యూరియా కోటాను ఈ మేరకు కుదించడం సరికాదు. కేంద్రం కేటాయింపులు పెంచాల్సిందిపోయి కుదించడటం సేద్యాన్ని, రైతులను ఉద్దేశపూర్వకంగా నిర్లక్ష్యం చేయడమే కాగలదు. ఖరీఫ్ రైతుకు అదనకు అవసరమైన యూరియా పుట్టని దుస్థితి దాపురించడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి తార్కాణం. మరోవైపు ఎరువులపై రైతులకు ఇచ్చే సబ్సిడీని భారంగా భావించిన కేంద్ర బిజెపి ప్రభుత్వం బడ్జెట్‌లో నిధులను తగ్గిస్తూ వస్తోంది. పర్యావరణం, ప్రజల ఆరోగ్యం కూడా ముఖ్యమే. ఇందుకు ఎరువుల వాడకాన్ని తగ్గించాలి. కానీ అందుకు తగినకార్యాచర ఒకటి తయారు కావాలి. రైతులకు సేంద్రియ ఎరువులు అందుబాటులోకి తీసుకుని రావాలి. ఇవేవి చేయకుండా అమ్మకాలపై ఆంక్షలు పెట్టడం సరికాదు. గతేడాది పదిశాతం కేటాయింపులు తగ్గించిందని ఎపి రైతులు వాపోతున్నారు. ఆంధ్రా రాష్ట్రంలో నిరుడు 39 లక్షల టన్నుల అమ్మకాలు జరగ్గా 35 లక్షల టన్నులకు ఈ ఏడాది కేటాయింపులు కుదించబడ్డాయి. నాలుగు లక్షల టన్నులు తగ్గిపోయాయి. కేంద్రం ఎరువుల కేటాయింపులను తగ్గిస్తే మారు మాట్లాడకుండా కూటమి నేతలు భారాన్ని రైతులపైకి నెట్టేసారు. కేంద్ర మంత్రులు, ఎన్‌డిఎ ఎంపిలు ప్రధాని మోడీని మాటమాత్రం అడగడం లేదు. వ్యవసాయ రాష్ట్రాలైన తెలంగాణ,ఆంధ్రప్రదేశ్‌కు, ఇక్కడి రైతాంగానికి మోడీ ప్రభుత్వం అన్యాయం తలపెట్టినా కూటమి నేతలు, బిజెపి నేతలు, కేంద్రమంత్రులు చోద్యంచూస్తున్నారు. 2024 ఖరీఫ్‌లో ఎ.పి. యూరియా వినియోగం 6.32 లక్షల టన్నులు కాగా 2025లో 6.22 లక్షల టన్నులకు కేటాయింపు తగ్గింది. నెలనెలా కేటాయింపులు, వచ్చినది చూస్తే కోత ఇంకా ఎక్కువే. ఉదాహరణకు జులైలో 3.05 లక్షల టన్నుల యూరియా రావాల్సి ఉండగా 2.85 లక్షల టన్నులే వచ్చాయి. ఈ కోతలు ఒక వైపు కొనసాగుతుండగా, గతేడాది ఖరీఫ్‌లో ఎప్పటి కంటే నైరుతి రుతుపవనాలు ఈ మారు మే 26న రాష్ట్రంలోకి ప్రవేశించడంతో

సీజన్ నెల రోజులు ముందుకొచ్చింది. రాయలసీమ, మరికొన్ని ప్రాంతాల్లో రైతులు ముందస్తుగా పంటలు సాగు చేయడంతో ఒక్కసారిగా యూరియాకు డిమాండ్ వచ్చింది. ధరలు, తెగుళ్లు, నీటి సదుపాయం ఇత్యాది కారణాలతో రైతులు పంటలను మారుస్తున్నారు. యూరియా డిమాండ్‌కు పంటల సరళిలో చోటు- చేసుకున్న మార్పులు కొంత వరకు కారణం. కేంద్రం కోతలను మేనేజ్ చేసే పనిలో వ్యవసాయశాఖ తలమునకలై ఈ పరిస్థితులను అంచనా వేయలేకపోయింది. ఇవన్నీ కలిసి ఖరీఫ్ రైతును ఎరువుల కోసం రోడ్డెక్కేలా చేన్నాయి. ఎరువులు అందుబాటులో ఉన్నాయని కొరత లేదని ప్రభుత్వం ఎంతగా మభ్యపెట్టాలని ప్రయత్నించినా ఆ ప్రచారంలో నిజం లేదనడానికి పెద్ద పెద్ద క్యూలైన్లలో గంటల కొలది పడిగాపులు పడుతున్న అన్నదాత అవస్థలు కళ్లకుకడుతున్నాయి. సగం జిల్లాల్లో యూరియా, డిఎపి లభ్యత అవసరం కంటే తక్కువగా ఉందని ప్రభుత్వ గణాంకాలే వెల్లడిస్తున్నాయి. ప్రభుత్వ లెక్కల్లో పొంతన లేకుండా మాట్లాడుతోంది. మార్క్‌ఫెడ్ వద్ద బఫర్ స్టాక్ అంటున్నా ఎటు తరలుతున్నాయో తెలీదు. ఇదే అదనుగా ప్రైవేటు డీలర్లు బ్లాక్ చేసి అధిక ధరలకు అమ్ముతున్నారు. వేరే ఎరువుకు లింక్ పెట్టి సొమ్ము చేసుకుంటున్నారు. కేంద్ర ప్రభుత్వమే పెద్ద ఎత్తున నానో ఎరువులను అంటగట్టడంతో వాటిని వదిలించు కునేందుకు తంటాలు పడుతున్నారు. క్షణాల్లో సమాచారం అందించే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, వాట్సాప్, రియల్ -టైం గవర్నెన్స్‌లు, డాష్ బోర్డులు రైతుల యూరియా కష్టాలను ఎందుకు పసిగట్టలేకపోతున్నాయో ముఖ్యమంత్రికి, ప్రభుత్వానికే తెలియాలి. రైతులకు మేలు చేసే విధంగా వ్యవసాయశాఖతో పని చేయించాలి. తెలంగాణకు మొత్తం 9 లక్షల టన్నుల యూరియా రావాల్సి ఉండగా 3 నుంచి 4 లక్షల టన్నుల యూరియా మాత్రమే ఇచ్చినట్లు ఎంపిలు ఆరోపించారు. ఫెర్టిలైజర్స్ పార్లమెంటరీ కమిటీ- ఛైర్మన్ క్రితీ ఆజాద్‌ను సోమవారం ఎంపీలు అంతా కలిసి ఈ అంశంపై వివరించినట్లు- చెప్పారు. కూటమి ప్రభుత్వాలున్న రాష్ట్రాలకు యూరియా పంపుతూ.. విపక్ష పార్టీల పాలనలో ఉన్న రాష్ట్రాలపై వివక్ష చూపిస్తున్నట్లు ఆరోపించారు.

అమెరికా చట్టాల ఉల్లంఘన ఆరోపణలు

▪ ఆరువేల విద్యార్థి వీసాల రద్దు

వాషింగ్టన్,ఆగస్ట్19(పద్మక్రాంతి):

సుమారు 6,000కు పైగా విద్యార్థుల వీసాలను అమెరికా విదేశాంగశాఖ రద్దు చేసినట్లు సీనియర్ అధికారి ఒకరు తెలిపారు. వలసచట్టం అమలు మరియు జాతీయ భద్రతా ఇబ్బందులను తగ్గించడం వంటి ప్రయత్నాల్లో భాగంగా వీసా రద్దు చర్యలు తీసుకున్నట్లు- పేర్కొన్నారు. తీవ్రమైన నేరాలు, ఉగ్రవాద సంబంధిత కార్యకలాపాలు సహా అమెరికా చట్టాలను ఉల్లంఘించడం, ఎక్కువకాలం దేశంలో ఉండటం వంటి కారణాలతో ఈ వీసాలను తిరస్కరించినట్లు- సమాచారం. ఫాక్స్ న్యూస్ కథనం ప్రకారం.. స్టేట్ డిపార్ట్‌మెంట్ 6,000 కంటే ఎక్కువ మంది విద్యార్థుల వీసాలను రద్దు చేసిందని ఫాక్స్ న్యూస్ కథనాన్ని మేము ధృవీకరించాము. వాటిలో అధిక భాగం దాడి, దోపిడీ, మద్యం లేదా మాదకద్రవ్యాలను వినియోగించి వాహనాలు నడపడం (డియుఐ), ఉగ్రవాదానికి మద్దతు ఇవ్వడం వంటివి ఉన్నాయి' అని ఆ అధికారి చెప్పారు. మొత్తం రద్దైన వీసాల్లో మూడింట రెండొంతులు నేరాలకు సంబంధించినవని అన్నారు. ఆ 6,000 వీసాల్లో సుమారు 4,000 సందర్శకుల చట్టాన్ని ఉల్లంఘించాయని ఆ అధికారి తెలిపారు. ఉగ్రవాదం మరియు భద్రతా కారణాలకు సంబంధించిన ఇమ్మిగ్రేషన్ మరియు జాతీయ భద్రతా చట్టంలోని విభాగాన్ని ఉటంకిస్తూ.. స్వల్ప సంఖ్య అయినప్పటికీ గణనీయంగా 200 నుండి 300 మధ్య వీసాలు ఐఎన్ఎ 3బి కింద రద్దు చేసినట్లు- తెలిపారు. వీసాలు రద్దు చేయబడిన విద్యార్థులు ఏ దేశాలకు చెందినవారు, వారు ఇప్పటికీ అమెరికాలోనే ఉన్నారా అన్న వివరాలను ఆ అధికారి వెల్లడించలేదు.

కాంగోలో తిరుగుబాటు దారుల కిరాతకం

కత్తులు, గొడ్డళ్లతో 52మంది నరికివేత

కాంగో,ఆగస్ట్19(పద్మక్రాంతి):

ఆఫ్రికా దేశమైన కాంగోలో ఇస్లామిక్ స్టేట్ మద్దతు కలిగిన తిరుగుబాటు-దారులు రెచ్చిపోయారు. కత్తులు, గొడ్డళ్లతో 52 మందిని నరికి చంపేశారు. ఈవిషయాన్ని స్థానిక అధికారులు తెలిపారు. కాంగో దళాల చేతిలో ఓటమి పాలవడంతో రగిలిపోయిన అలైట్ డెమోక్రటిక్ ఫోర్సెస్ (ఏడీఎఫ్) సభ్యులు ఈ ఘాతుకానికి పాల్పడ్డారని అక్కడి అధికారి తెలిపారు. బెని, లుబెరో ప్రాంతాల్లోని పౌరులపై ఏడీఎఫ్ తిరుగుబాటుదారులు దాడికి పాల్పడినట్లు వెల్లడించారు. నిద్రపోతున్న ప్రజలను లేపి.. తాళ్లతో చేతులు కట్టి కత్తులు, గొడ్డళ్లతో అతికిరాతకంగా నరికి చంపారన్నారు. మెలియా గ్రామంలోనే దాదాపు 30 మంది ప్రాణాలు తీశా-రన్నారు. ఎనిమిది మంది మహిళలు, ఇద్దరు చిన్నారులతో సహా మొత్తం 52 మంది ప్రాణాలు కోల్పోయినట్లు- వివరించారు. ఇళ్లకు కూడా నిప్పంటించారని, మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందన్నారు. ఇటీవల ఓ క్యాథలిక్ చర్చి ప్రాంగణంలో తిరుగుబాటు దారులు కాల్పులు జరిపారు. ఈ ఘటనలో 38 మంది ప్రాణాలు కోల్పోయారు. ఇస్లామిక్ స్టేట్‌తో ముడిపడి ఉన్న తిరుగుబాటు- సంస్థ ఏడీఎఫ్. ఈ సంస్థ ఉగాండా, డెమోక్రటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో సరిహద్దు ప్రాంతాల్లో కార్యకలాపాలను నిర్వహిస్తోంది. పౌరులే లక్ష్యంగా కొన్నేళ్లుగా దాడులకు పాల్పడుతోంది. 2013 నుంచి ఇప్పటివరకు దాదాపు 6వేల మందికి పైగా బలిగొన్నట్లు- నివేదికలు ఉన్నాయి. ఏడీఎఫ్‌పై అమెరికా, ఐరాస భద్రతామండలిలు ఆంక్షలు విధించాయి.

బ్రిటన్‌లో జాత్యహంకార దాడి

▪ ఇద్దరు సిక్కుల ఊచకోత

లండన్,ఆగస్ట్19(పద్మక్రాంతి):

బ్రిటన్‌లో ఇద్దరు వ్యక్తులపై జాత్యహంకార దాడి ఘటన తీవ్ర కలకలం రేపుతోంది. ఈ ఘటనకు పాల్పడిన ముగ్గురు యువకులను పోలీసులు అరెస్టు చేశారు. ఈ దాడులకు సంబంధించిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి. శిరోమణి అకాలీదళ్‌కు నాయకత్వం వహిస్తున్న సుఖ్‌బీర్ సింగ్ బాదల్ తెలిపిన వివరాల ప్రకారం.. యూకేలోని వోల్వర్‌హాంప్టన్ రైల్వేస్టేషన్ వద్ద ఈనెల 15న ఈ ఘటన జరిగింది. ఇద్దరు సిక్కు వ్యక్తులపై ముగ్గురు యువకులు దాడి చేశారు. ఈ జాత్యహంకార దాడిని తాను పూర్తిగా ఖండిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈసందర్భంగా యూకేలోని సిక్కు ప్రవాసుల భద్రత గురించి అధికార ప్రభుత్వం వద్ద లేవనెత్తాలని విదేశాంగ మంత్రి జైశంకర్‌ను ఆయన కోరారు. బాధితులకు న్యాయం చేయాలని అక్కడి పోలీసులను అభ్యర్థించారు. ఇలాంటి ప్రవర్తనను సహించేది లేదని పోలీసులు హెచ్చరించారు. ఈ ఘటనకు సంబంధించిన ముగ్గురు యువకులను అదుపులోకి తీసుకున్నామని, దీనిపై విచారణ కొనసాగుతుందన్నారు. అయితే, ఆ తర్వాత బెయిల్‌పై నిందితులు విడుదలైనట్లు- తెలుస్తోంది. యూకే ఎంపీ సురీనా బ్రాకెన్‌రిడ్జ్ కూడా ఈ దాడిని ఖండించారు. ఘటనకు సంబంధించిన నివేదికలను తనకు అందజేయాలని పోలీసులను ఆదేశించారు. ఈసందర్భంగా వోల్వర్‌హాంప్టన్‌లోని ప్రజలంతా ఐక్యంగా ఉండాలని ఎంపీ పిలుపునిచ్చారు.

మరాఠా యోధుడి ఖడ్గం సేకరణ

ముంబయి,ఆగస్ట్19(పద్మక్రాంతి):

17-18 శతాబ్దాల మధ్యకాలంలో మరాఠా సామ్రాజ్యాన్ని దేశంలోని ఇతర ప్రాంతాలకు విస్తరించిన యోధుడు ఒకటో రఘుజి భోంస్లేకి చెందిన ఖడ్గాన్ని మహారాష్ట్ర ప్రభుత్వం సేకరించింది. లండన్‌లో జరిగిన ఒక వేలంపాటలో చేజిక్కించుకున్న ఈ ఖడ్గాన్ని ముంబయికి తీసుకొచ్చారు. ఇది దేశ వారసత్వ సంపదను పునరుద్ధరించేందుకు ఉద్దేశించిన చర్య అని ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ అన్నారు. ఖడ్గాన్ని పి.ఎల్.దేశ్‌పాండే అకాడమీలో భద్రపరిచామని, సాంస్కృతిక శాఖ మంత్రి అశీశ్ షెలార్ అన్నారు. ఈ ఖడ్గాన్ని ఊరేగింపుగా తీసుకెళ్లేందుకు ఒక బైక్ ర్యాలీ నిర్వహించాలని ముందు నిర్ణయించారు కానీ భారీ వర్షాల కారణంగా దాన్ని రద్దు చేశారు. ఛత్రపతి షాహు మహారాజ్‌కు సేనాపతిగా పనిచేసిన రఘుజీ భోంస్లే నాగ్‌పుర్ సామ్రాజ్య స్థాపకునిగా ప్రసిద్ధుడు. ఆయన మరాఠా సామ్రాజ్యాన్ని బెంగాల్, ఒడిశా తదితర ప్రాంతాలకు విస్తరించారు.

ఇండియా కూటమి పోటీ అభ్యర్థి

ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డి

▪ ఉదయం సమావేశమై ఖరారు చేసిన విపక్ష నేతలు

న్యూఢిల్లీ,ఆగస్ట్19(పద్మక్రాంతి):

ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో తమ అభ్యర్థిని పోటీకి నిలపాలని ఇండియా కూటమి నిర్ణయించింది. ఈ మేరకు ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా తెలంగాణకు చెందిన విశ్రాంత జస్టిస్ బి. సుదర్శన్‌రెడ్డి పేరును ఇండియా కూటమి మంగళవారం ఖరారు చేసింది. జస్టిస్ బి. సుదర్శన్‌రెడ్డి.. గతంలో సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పని చేశారు. 2007 నుంచి 2011 మధ్య సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డి విధులు నిర్వహించారు. ఆ తర్వాత గోవా లోకాయుక్తగా సైతం ఆయన పని చేశారు. జస్టిస్ సుదర్శన్ రెడ్డి స్వస్థలం తెలంగాణలోని రంగారెడ్డి జిల్లా ఆకుల మైలారం గ్రామం. ఉప రాష్ట్రపతి ఎన్నిక ఏకగ్రీవం చేయాలని మోదీ ప్రభుత్వంలోని పలువురు కేంద్ర మంత్రులు పిలుపునివ్వగా, ఇండియా కూటమి నీళ్లు చల్లింది. ఆ క్రమంలో ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బి సుదర్శన్ రెడ్డి పేరును తెరపైకి తీసుకువచ్చింది. ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో దక్షిణాదికి ప్రాతినిధ్యం కల్పిస్తున్నట్లు సీపీ రాధాకృష్ణన్‌ను తమ అభ్యర్థిగా బీజేపీ ఇప్పటికే ప్రకటించింది. ఇండియా కూటమి సైతం ఈ ఎన్నికల్లో తమ అభ్యర్థిగా దక్షిణాదికి చెందిన వ్యక్తినే ఎంపిక చేయాలని భావించింది. అందులోభాగంగా తెలంగాణకు చెందిన జస్టిస్ బి సుదర్శన్ రెడ్డి పేరును ఎవరూ ఊహించని విధంగా తెరపైకి తీసుకు వచ్చింది. మంగళవారం న్యూఢిల్లీలో ఇండియా కూటమిలోని భాగస్వామ్య పక్షాల పార్టీల నేతలు సమావేశమయ్యారు. ఈ ఎన్నికల్లో అభ్యర్థిని నిలపాలని కీలక నిర్ణయం తీసుకున్నారు. మరోవైపు ఇండియా కూటమి నుంచి డీఏంకే ఎంపీ తిరుచ్చి శివను రంగంలోకి దింపుతారంటూ ఊహాగానాలు ఊపందుకున్నాయి. ఉప రాష్ట్రపతి పదవికి జగదీప్ దన్‌ఖడ్ అకస్మాతుగా రాజీనామా చేశారు. అనారోగ్య కారణంగానే తాను ఈ పదవి నుంచి తప్పుకుంటున్నట్లు- ఆయన ప్రకటించారు. కానీ ఆయనకు ఇంకా రెండేళ్లకు పైగా పదవి కాలం ఉన్నప్పటికీ ఎందుకు రాజీనామా చేశారంటూ మోదీ ప్రభుత్వంపై ఇండియా కూటమిలోని పలు రాజకీయ పార్టీల నేతలు విమర్శలు సంధించారు. ఇక జగదీప్ దన్‌ఖడ్ రాజీనామా చేయడంతో ఆ పదవికి ఎన్నిక అనివార్యమైంది. ఇక ఎన్డీయే కూటమి అభ్యర్థిగా బరిలో దిగుతారంటూ.. పలువురి పేర్లు తెరపైకి వచ్చాయి. అయినా చివరకు ఆ పదవి ప్రస్తుత మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ వరించింది. దీంతో ఆయన ఉప రాష్ట్రపతి పదవికి నామినేషన్ దాఖలు చేయనున్నారు. అయితే ప్రభుత్వంలో అత్యున్నత స్థాయి పదవులకు వివిధ రాష్ట్రాల గవర్నర్లను ఎన్డీయే ఎంపిక చేస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే రాష్ట్రపతిగా ద్రౌపది ముర్మతోపాటు- ఇటీవల ఉప రాష్ట్రపతి పదవికి రాజీనామా చేసిన జగదీప్ దన్‌ఖన్ సైతం ఈ పదవి చేపట్టేముందు గవర్నర్‌గా విధులు నిర్వహించిన సంగతి తెలిసిందే. అలాగే సీపీ రాధాకృష్ణను సైతం మహారాష్ట్ర గవర్నర్ పదవి నుంచి ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా ఎంపిక చేశారు. ఈ క్రమంలో దక్షిణ్యాదికే చెందిన మాజీ సుప్రీం న్యాయమూర్తి జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డిని ఎంపిక చేయడం ద్వారా ఇండియా కూటమి అధికారెన్‌డిఎకు షాక్ ఇచ్చింది.

RNI No : TELTEL/2022/85167
పద్మక్రాంతి
(వాస్తవాలు వెలుగులోకి) తెలుగు దినపత్రిక

హైదరబాద్ బ్రాండ్‌కు తగ్గట్లుగా గణేశ్ ఉత్సవాలు

మేయర్ గద్వాల విజయలక్ష్మి, డీజీపి డా జితేందర్ , ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులు, భాగ్యనగర్, బాలాపూర్, ఖైరతాబాద్ గణేష్ ఉత్సవ సమితి సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.... ఈ నెల 27 వ తేదీన ప్రారంభమై సెప్టెంబర్ 6 వ ముగియనున్న గణేష్ ఉత్సవాలు–2025 సజావుగా జరిపేందుకు నిర్వాహకులు,ప్రజలు తమ పూర్తి సహకారం అందించాలనీ ప్రభుత్వం తరపున కోరుతునన్నారు. భక్తి పారవశ్యంతో ఆధ్యాత్మిక ఉట్టిపడేలా ధార్మిక కార్యక్రమాన్ని గతం సంవత్సం కంటే ఘనంగా నిర్వహించేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా సహకారం అందిస్తుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి సూచన, మార్గదర్శనం మేరకు గణేష్ ఉత్సవాల ప్రతిష్టాపన, నిర్వహణ, నిమజ్జనం సజావుగా జరిగేలా పకడ్బందీ ఏర్పాట్లు– చేస్తున్నామన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా , ట్రాఫిక్ సమస్యలు ఉత్పన్నం కాకుండా పోలీసులు పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. విద్యుత్, అగ్ని ప్రమాదాలు తలెత్తకుండా చర్యలు చేపట్టలనీ సంబంధిత అధికారులకు సూచించారు. నిర్వహకులు స్వీయ జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. ప్రతి మండపం వద్ద విద్యుత్ ప్రమాదం జరగకుండా తీసుకోవాల్సిన చర్యలపై కరపత్రాలను ముద్రించి ప్రజలకు పంపిణీ చేయాలని విద్యుత్ అధికారులకు మంత్రి సూచించారు. ఇప్పటికే రోడ్డు సేఫ్టీ కార్యక్రమం ద్వారా నగరంలో రోడ్లకు మరమ్మతులు చేపడుతున్నట్లు– తెలిపారు. వరుసగా కురుస్తున్న వర్షాల వల్ల రోడ్లు దెబ్బతింటు–న్నాయని చెప్పారు. అదనపు నిధులతో దెబ్బతిన్న రోడ్లకు నార్మల్ కండిషన్ కు తెస్తున్నట్లు– తెలిపారు. ఎండోమెంట్, సాంస్కృతిక శాఖలు ఉత్సవ ప్రాధాన్యాన్ని సమాజానికి ఉపయోగపడేలా విస్తృత ప్రచారం చేయాలన్నారు. సంబంధిత అన్ని ప్రభుత్వ శాఖలకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చాం. గణేష్ ఉత్సవాలలో శాఖలు తమకు ఇచ్చిన భక్తి భావంతో బాధ్యతను నిక్కచ్చిగా నిర్వర్తించాలనీ ఆదేశించారు. నిర్లక్ష్యం చేస్తే బాధ్యులపై చర్యలు

మొదటి పేజీ తరువాయి

తప్పవని హెచ్చరించారు. ఇది అందరి పండుగ. హైదరాబాద్ లో జరిగే బిగ్గెస్ట్ ఫెస్టివల్. అన్ని ప్రభుత్వ శాఖలు, ఉత్సవ సమితి ,ప్రజలు పరస్పర సహకారంతో సక్సెస్ చేద్దామని మంత్రి అన్నారు. మేయర్ గద్వాల విజయలక్ష్మీ మాట్లాడుతూ.... గణేష్ ఉత్సవాల నిర్వహణలో జీహెచ్ఎంసీది అతిపెద్ద బాధ్యత అని అన్నారు. వేడుకల్లో జీహెచ్ఎంసీ చేస్తున్న ఏర్పాట్ల పై కమిషనర్ సమావేశంలో సవివరమైన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారని అన్నారు. లోటుపాట్లు సమీక్షించుకుంటూ గత సంవత్సరం కంటే వైభవంగా వేడుకలు నిర్వహిస్తామని చెప్పారు. క్షేత్ర స్థాయిలో ఏమైనా సమస్యలు ఉంటే ఉత్సవ సమితి సభ్యులు లిఖిత పూర్వకంగా తనకు గాని, కమిషనర్ కు గానీ తెలిజేస్తే ...వాటిని పరిష్కరిస్తామని అన్నారు. వర్షాలు కురుస్తున్నందున నిర్వాహకులు, ప్రజలు, యంత్రాగం అప్రమత్తంగా ఉంటూ ఉత్సవాలను ఎలాంటి ఆటంకాలు లేకుండా సేఫ్ గా జరుపుకుందామని అన్నారు. డీజీపి డా జితేందర్ మాట్లాడుతూ... గణేష్ ఉత్సవాలలో అన్ని ప్రభుత్వ శాఖల సమన్వయం, సహకారంతో హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ప్రశాంత వాతావరణంలో వేడుకలు నిర్వహించేందుకు పోలీస్ యంత్రాంగం అన్ని ఏర్పాట్లు– చేస్తుందన్నారు. గత సంవత్సరం కంటే అదనంగా సిబ్బందిని డ్యూటీ కి ఉపయోగిస్తామని చెప్పారు. అన్ని ప్రభుత్వ శాఖలు ఎలాంటి గ్యాప్ లేకుండా సమన్వయం చేసుకుంటే వేడుకలు బాగా జరుగుతాయన్నారు. వర్షం పడుతున్నందున ప్రమాదాలు జరగకుండా నిర్వాహకులు ప్రజలు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని డీజీపి సూచించారు. జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్ మాట్లాడుతూ... గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో జరిగే గణేష్ ఉత్సవాలలో జీహెచ్ఎంసీ కీలక పాత్ర పోషిస్తుందనీ చెప్పారు. జీహెచ్ఎంసీ అన్ని విభాగాలు, ఇతర శాఖలతో సమన్వయంతో పౌరుల సౌకర్యం, భద్రత దృష్ట్యా నిరంతరం కృషి చేస్తున్నాయని ఆయన చెప్పారు. ఊరేగింపు జరిగే ప్రధాన మార్గాలు , జాతీయ రహదారుల్లో గుంతలు పూడ్చడం ,రోడ్డు మరమ్మత్తు పనులు చేస్తున్నట్లు– తెలిపారు. మౌలిక సదుపాయాలతో పాటు– శుభ్రతా చర్యలు, వీధి దీపాలు, తాగునీటి సౌకర్యం, మొబైల్ టాయిలెట్లు–, వైద్య శిబిరాలు, కృత్రిమ పాండ్ ల నిర్మాణం వంటి ఏర్పాట్లు– చేస్తున్నట్లు– కమిషనర్ తెలిపారు. ఇంజనీరింగ్ బృందాలు హుస్సేన్‌సాగర్‌తో పాటు– ప్రధాన చెరువులు, నిమజ్జన స్థలాల్లో క్రేన్లు, పరికరాలను సిద్ధం చేస్తున్నాయన్నారు. నగర ప్రజలకు 2 లక్షల ఎకో ఫ్రెండ్లీ గణేష్ ల ప్రతిమలను పంపిణీ చేస–్తున్నామని చెప్పారు. వేడుకల్లో బడ్జెట్, మౌలిక సదుపాయాల సహకారం అందిస్తున్నామని కమిషనర్ మంత్రికి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు గణేష్ మండపాలకు గత సంవత్సరం లాగే ఉచిత విద్యుత్ అందిస్తామని విద్యుత్ సంస్థ సిఎండి ముషారఫ్ అలీ ఫరూఖీ తెలిపారు. విద్యుత్ ప్రమాదాలు జరగకుండా చూస్తామన్నారు.

ఒక్క ఫోటో వెయ్యి భావాలకు సమానం

మొదటి పేజీ తరువాయి

స్పెషల్ కమిషనర్ సి.హెచ్. ప్రియాంక, సిఎం కార్యాలయం సీపీఆర్ఓ మల్సూర్‌లు అతిథులుగా హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలన చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ, కాలాన్ని బంధించి మధుర స్మృతులను అందించే శక్తి ఒక్క ఫోటోగ్రఫర్లకే ఉంటుందని, వారిని ప్రోత్సహించే దిశగా ప్రతీ సంవత్సరం వరల్డ్ ఫోటోగ్రఫీడేను అధికారికంగా నిర్వహించి, ఫోటో కాంపిటిషన్లలో విజేతలను నగదు బహుమతులు, మెమెంటోలను ప్రదానం చేస్తున్నామని వెల్లడించారు. మాయని జ్ఞాపకాల, తీయాని కల ఫోటోగ్రఫీ అని పేర్కొంటూ, ఎన్నో దశాబ్దాలు గడిచినా ఒక్క ఫోటో మాయని గత స్మృతుల్ని తెలియ చేస్తుందని అన్నారు. రాజీవ్ గాంధీ హత్యోదంతాన్ని గుర్తు

చేస్తూ, ఆ సంఘటనలో ఉన్న ఫోటోగ్రాఫర్ తీసిన చిత్రం ద్వారానే హంతకులను పట్టు–కున్న ఉదంతాన్ని వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు మాట్లాడుతూ, ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లేది ఫోటో జర్నలిస్టులని అన్నారు. స్వాతంత్రోద్యమం నుండి ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ప్రచార మాధ్యమాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని, వీటిలో ఫోటోగ్రఫీకి అత్యంత ప్రాధాన్యత ఉందన్నారు. సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ ప్రియాంక మాట్లాడుతూ, కాలం గడచినా, ఫోటోలు మాత్రం చెక్కుచెదరకుండా గత మధుర స్మృతులను మిగులుస్తాయని పేర్కొన్నారు. ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాలన్నీ సమాచార శాఖ ఆధ్వర్యంలో గత 28 ఏళ్లుగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈసారి 5 విభాగాలకు నిర్వహించిన ఫోటో కాంపిటీషన్‌కు 94 మంది పాల్గొని 744 ఫోటోలను పంపించారని చెప్పారు. ఫోటోగ్రఫీ రంగంలో నిష్ణాత్గు÷నై వారిచే ఏర్పాటు– చేసిన ప్రత్యేక కమిటీ– విజేతలను ఎంపిక చేసిందని వివరించారు. ప్రధానంగా, రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, చేయూత, రాజీవ్ యువ వికాసం, జనరల్ అనే ఐదు విభాగాలుగా ఎంట్రీ–లను ఆహ్వానించి ప్రతీ విభాగానికి 8 బహువ–ుతులను ప్రకటించామని తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ పోటీ–లలో పాల్గొన్న విజేతలకు నగదు , శాలువాతో పాటు– మెమెంటోను మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సి.ఎస్. రామకృష్ణా రావు, సమాచార శాఖ స్పెషల్ కమిషనర్ ప్రియాంక, మీడియా అకాడమీ ఛైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, సీపీఆర్ఓ మల్సూర్‌లు అందచేశారు.

భవిష్యత్ అంతా హార్టికల్చర్‌దే

మొదటి పేజీ తరువాయి

అన్ని సౌకర్యాలతో హార్టికల్చర్ యూనివర్సిటీని ఏర్పాటు– చేయడానికి ప్రయ–త్నం చేస్తున్నామని అన్నారు. మిగతా అన్ని రంగాల కంటే వ్యవసా–యరంగానికే అత్యంత ప్రాధాన్యం ఉంది. భవిష్యత్తు అంతా వ్యవసాయానిదే. గత 4 సంవత్సరాల క్రితం కరోనా సమయంలో అన్ని వ్యవస్థలు మూతపడినా, నాగలి ఆగలేదు. రైతు శ్రమ ఆగలేదు. ఇంకా ఎక్కువ మె–త్తంలో దిగుబడులు సాధించడం జరిగింది. హార్టికల్చర్ విద్యార్థుల భవిష్యత్తు ఉజ్వలంగా ఉటుందని, విద్యార్థులుగా ప్రావీణ్యతను పెంచుకుంటే, సాఫ్ట్ వేర్ ఉద్యోగుల కన్నా, మీకు ఎక్కువ డిమాండ్ ఉంటుందని మంత్రి పేర్కొన్నారు. విద్యార్థులు మొత్తం కోర్సులో సగానికి కన్నా ఎక్కువ రోజులు పోలాల్లో ఉండి, వ్యవసాయంలో ప్రావీణ్యం సంపాదించుకోవాలని, రైతు చేసే వ్యవసాయ విధానాలను పరిశీలించాలని తెలిపారు. హార్టికల్చర్ పంటలను అభివృద్ధి చేస్తే, అనేక సమస్యలకు పరిష్కారం లభిస్తుందని, దేశంలో లక్ష కోట్లతో పామాయిల్ దిగుమతి చేసుకోవడం జరుగుతుందని, పామాయిల్ దిగుమతి తగ్గించాలంటే, ఇప్పుడు దేశవ్యాప్తంగా ఉన్న 13 లక్షల ఎకరాలలో ఉన్న పామాయిల్ పంటను 70 లక్షల ఎకరాలకి విస్తరించినట్లయితే, డిమాండ్ ను అధిగమించడానికి అవకాశం ఉంటు–ందన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం 2.65 లక్షల ఎకరాలలో ఆయిల్ పామ్ సాగు చేయడం జరుగుతుందని, ఆయిల్ పథకాన్ని అమలు చేయడంలో రాష్ట్రం దేశంలోనే మొదటి స్థానంలోఉందని, రానున్న 4 సంవత్సరాలలో రాష్ట్రంలో పామాయిల్ పంటను 10 లక్షల ఎకరాలకు రాష్ట్రంలో విస్తరించడానికి ప్రణాళిక చేయడం జరిగిందన్నారు. కూరగాయలు, పండ్ల తోటలతో పాటు–గా జాజి, వక్క, మెకడమియా లాంటి అన్ని పంటలను పండించడానికి తెలంగాణ నేలలు అనుకూలంగా ఉన్నాయని అన్నారు. భవిష్యత్తు అంతా హార్టికల్చర్ దే అని నేను భావిస్తున్నానని పేర్కొన్నారు. రైతుల ఆదాయం పెరగడానికి ఉద్యానపంటలు ఒక గ్రోత్ ఇంజన్ గా నిలుస్తున్నాయని మంత్రిగారు పేర్కొన్నారు. హార్టికల్చర్ శా–స్త్రవేత్తలు, రైతులు హార్టికల్చర్ పంటలు సాగుచేయడానికి అవసరమైన పరిశోధనలను విస్తృతం చేసి, సూచనలు సలహాలు అందించాలని మంత్రిగారు పేర్కొన్నారు. యూనివర్సిటీ–లో పరిశోధన, సాంకేతిక పరిజజానం, ఆధునిక బోధన విషయాలలో పూర్తి స్థాయిలో రాష్ట్ర ప్రభుత్వం సహకరిస్తుందని మంత్రిగారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయకమిషన్ చైర్మన్ శ్రీ కోదండ రెడ్డి గారు, వైస్ చాన్స లర్ రాజిరెడ్డి గారు, వ్యవసాయశాఖ సెక్రటరి శ్రీ రఘునందన్ రావు గారు, వ్యవసాయ కమిషన్ సభ్యులు మరియు యూనివర్సిటి ప్రొఫెసర్లు పాల్గొన్నారు.

తెలంగాణ కోటా యూరియాను ఇవ్వండి

మొదటి పేజీ తరువాయి

రాష్ట్రాన్ని బద్నాం చేసే ప్రయత్నం కేంద్రం ప్రభుత్వం చేస్తుందని విమర్శించారు. తెలంగాణకు రావాల్సిన యూరియా వాటాపై హైదరాబాద్‌లోని గాంధీ భవన్ వేదికగా టీ–పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ విలేకర్లతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలపై కేంద్రం సవితి తల్లిలా వ్యవహరిస్తోందంటూ ఆరోపించారు. తెలంగాణకు రావాల్సిన యూరియా కోసం తమ పార్టీ ఎంపీలు పార్లమెంట్ వద్ద ఆందోళన చేస్తున్నారన్నారు. పార్టీ ఎంపీల ఆందోళనకు ప్రియాంక గాంధీ కూడా మద్దతు పలికారని గుర్తు చేశారు. యూరియా కోసం రైతులు రహదారి పైకి వచ్చి ఆందోళన చేస్తున్నారని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన యూరియా వాటా ఇవ్వాల్సిందిగా ఈ సందర్భంగా కేంద్రానికి ఆయన విజ్ఞప్తి చేశారు.

కాళేశ్వరం కమిషన్‌పై హైకోర్టులో సవాల్

మొదటి పేజీ తరువాయి

వెళ్లారు. ఈ మేరకు ఇద్దరు హైకోర్టులో వేర్వేరు పిటిషన్లు దాఖలు చేశారు.
రాజకీయ కక్ష సాధింపులో భాగంగానే ప్రభుత్వం కాళేశ్వరం కమిషన్ వేసిందని.. కమిషన్ నివేదికపై స్టే ఇవ్వాలని కేసీఆర్, హరీష్ విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వానికి ఏది కావాలో కమిషన్ నివేదిక ఆ రకంగా ఉందని ఆరోపించారు. వీరి పిటిషన్లు 2025, ఆగస్ట్ 20న విచారణకు వచ్చే అవకాశం ఉన్నట్లు– తెలిసింది. కేసీఆర్, హరీష్ రావు పిటిషన్లపై హైకోర్టు ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందని ఉత్కంఠ నెలకొంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో భాగమైన మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం బారాజ్‌ల నిర్మాణంలో జరిగిన అవకతవకలపై విచారణ కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం కమిషన్ ఏర్పాటు– చేసిన సంగతి తెలిసిందే. 2024, మార్చి 14న జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలో ఏర్పా–టైన ఏకసభ్య న్యాయవిచారణ కమిషన్ దాదాపు 15 నెలల పాటు విచారణ జరిపింది. వీటికి సంబంధించిన డీపీఆర్, డిజైన్లను పరిశీలించిన కమిషన్.. విజిలెన్స్ రిపోర్ట్ ఆధారంగా ఇరిగేషన్ శాఖ అధికారులు, కాంట్రాక్టర్లు, రాజకీయ నాయకులను విచారించింది. విచారణలో భాగంగా అప్పటి సీఎం కేసీఆర్, ఆర్థిక శాఖ మంత్రి ఈటల రాజేందర్, ఇరిగేషన్ మినిస్టర్ హరీష్ రావును కూడా కమిషన్ విచారించింది. అధికారులు, క్రాంటాక్టర్లు, రాజకీయ నాయకులు ఇలా మొత్తం 115 మందిని విచారించి వారి స్టే–టె–÷–మంట్లు– రికార్డ్ చేసింది కమిషన్. వారి వాంగ్మూలాలను విశ్లేషించి తుది రిపోర్టును తయారు చేసి ప్రభుత్వానికి సమర్పించింది. కాళేశ్వరం ఫైనల్ రిపోర్ట్ ప్రభుత్వానికి చేరడంతో అందులో ఏముందనే దానిపై ఉత్కంఠ నెలకొంది. కాళేశ్వరం కమిషన్ రిపోర్ట్ కాపీ ఇవ్వాలని బీఆర్ఎస్ ప్రభుత్వానికి కోరగా.. అందుకు సర్కార్ నో చెప్పింది. కాళేశ్వరం కమిషన్ రిపోర్టును నేరుగా అసెంబ్లీలోనే టేబుల్ చేసి చర్చ జరుపుతామని స్పష్టం చేసింది. ఈ తరుణంలో కాళేశ్వరం కమిషన్ రిపోర్టుపై స్టే ఇవ్వాలని కోరుతూ కేసీఆర్, హరీష్ రావు కోర్టు మెట్లు ఎక్కడం రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది.

విద్యా ఉద్యోగాల్లోనే రిజర్వేషన్లు

మొదటి పేజీ తరువాయి

రాజకీయాల్లో అవసరం లేదని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు ఇవ్వాలన్న చిత్తశుద్ధి కాంగ్రెస్ పార్టీకి లేదని... నిజంగా చిత్తశుద్ధి ఉంటే, బీసీల జాబితాలో ముస్లింలను ఎందుకు చేరుస్తున్నారని అన్నారు. బీసీలకు ఇప్పటికే బీసీ–బీ, బీసీ–ఈ, ఈబీసీ కింద రిజర్వేషన్లు అమలులో ఉన్నాయని... రిజర్వేషన్లు విద్య, ఉద్యోగాల్లో మాత్రమే ఉండాలని... రాజకీయాల్లో మాత్రం ఇది సరైన పద్ధతి కాదని అన్నారు. మతం ఆధారంగా రిజర్వేషన్లకు బీజేపీ వ్యతిరేకమని స్పష్టం చేశారు. ప్రత్యామ్నాయంగా తెలంగాణలోని ప్రజలు నమ్మకంతో బీజేపీ వైపు చూస్తున్నారని చెప్పుకొచ్చారు. రాష్ట్రంలో ఏ ఎన్నిక జరిగినా బీజేపీని గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని జోస్యం చెప్పారు రాంచందర్ రావు. రైతు బంధు నిధులు ఇవ్వకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేసిందని ఆరోపించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ లక్షలాది మంది రైతులకు ఏ ఒక్కసారి ఆపకుండా పీఎం కిసాన్ యోజన నిధులు జమ చేస్తున్నారని స్పష్టం చేశారు. రిటైర్‌మెంట్ డబ్బులు కూడా ఇవ్వకుండా ఉద్యోగులను ఇబ్బందులకు
గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు, ఉద్యోగులు నేడు బీజేపీ వైపు చూస్తున్నారని చెప్పుకొచ్చారు. దేశవ్యాప్తంగా నరేంద్ర మోదీ పాలన వైపు చూస్తున్నారని వెల్లడించారు. కార్యకర్తలు కలిసి కట్టుగా పనిచేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని రాంచందర్ రావు దిశానిర్దేశర చేశారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కేంద్రం యూరియా ఇవ్వడం లేదు అని అబద్ధపు ప్రచారం చేస్తున్నారని.. రైతుల ఇబ్బందులకు నిజమైన కారణం రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యమేనని అన్నారు.
మార్క్‌ఫెడ్ ద్వారా యూరియా సరఫరా సరిగ్గా జరగడం లేదని... ఎరువుల దుకాణాల్లో యూరియా దొరక్కపోవడానికి రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను కేంద్రంపై నెట్టడం సిగ్గుచేటని అన్నారు రామచందర్ రావు.రాబోయే రోజుల్లో ఏ శక్తి అడ్డొచ్చినా, తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడం తథ్యమని అన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన వెంటనే వికారాబాద్ జిల్లా పేరును అనంతగిరి జిల్లాగా మారుస్తామని.. అనంతగిరి పర్యాటక కేంద్రంగా దక్షిణ ఊటీగా ప్రసిద్ధి చెందిందని, అనంత పద్మనాభస్వామి ఆశీర్వాదంతో రానున్న రోజుల్లో వికారాబాద్‌లో బీజేపీ మూడు అసెంబ్లీ స్థానాలు గెలుస్తుందని అన్నారు రామచందర్ రావు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా బీజేపీని గెలిపించేలా ప్రతి కార్యకర్త పనిచేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణలో ప్రజలు ఇప్పుడు బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు ప్రత్యామ్నాయంగా బీజేపీని చూస్తున్నారని.. గత బీఆర్ఎస్,ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాలు రెండూ ఒకే తీరుగా పాలనలో వైఫల్యం చెందాయని అన్నారు.

మొదటి పేజీ తరువాయి

తెలుగు వాడిని ఉపరాష్ట్రపతిగా ఎన్నుకుందాం

ఇండియా కూటమి అభ్యర్థిగా మాత్రమే ఎంపిక చేశారని అన్నారు. పివిని నంద్యాల నుంచి ఎన్నుకునే సమయంలో ఆనాడు ఎన్టీఆర్ ఏకగ్రీవ ఎన్నికకు పిలుపునిచ్చారని, ఆయన స్ఫూర్తితో మనమంతా తెలుగువాడైన సుదర్శన్ రెడ్డిని గెలిపించుకుందామని అన్నారు. దేశంలో రాజ్యాంగ వ్యవస్థలను ఎన్డీయే దుర్వినియోగం చేస్తోందని రేవంత్‌రెడ్డి విమర్శించారు. జూబ్లీహిల్స్‌లోని నివాసంలో ఏర్పాటు– చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజాస్వామ్యాన్ని, ఎన్నికల వ్యవస్థలను ఎన్డీయే అపహాస్యం చేస్తోంది. రాజ్యాంగ రక్షణ కోసం పోరాడుతున్న కూటమి ఒక వైపు.. రాజ్యాంగాన్నే రద్దు చేయాలని చూస్తున్న కూటమి మరో వైపు. పీవీ నరసింహారావు తర్వాత తెలుగువాడిని కీలక పదవిలో కూర్చోబెట్టే అవకాశం మనకు వచ్చింది. తెలుగు రాష్ట్రాలకు చెందిన లోక్‌సభ, రాజ్యసభ సభ్యులు ఏకతాటి మీదకు రావాలి. తెదేపా, వైకాపా, భారత రాష్ట్ర సమితి, ఎంఐఎం సహా అన్ని పార్టీలు.. ఇండియా కూటమి ఉప రాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్‌రెడ్డికి మద్దతు తెలపాలి. చంద్రబాబు, కేసీఆర్, జగన్, పవన్ కల్యాణ్‌కు విజ్ఞప్తి చేస్తున్నా. రాజకీయాలకు అతీతంగా తెలుగు రాష్ట్రాల నేతలంతా కలిసి రావాలి. ఆనాడు ప్రధాని పీవీ నరసింహారావుకు ఎన్టీఆర్ మద్దతు ఇచ్చారు. నంద్యాల ఉప ఎన్నికలో పీవీపై పోటీ– పెట్టకుండా గెలిపించారు. తెలుగువాడు అత్యున్నత స్థానంలో ఉండాలనే భావనతో సహకరించారు. ఇప్పుడు మరోసారి తెలుగు నేతలంతా ఎన్టీఆర్ స్ఫూర్తితో సహకరించాలి. జస్టిస్ సుదర్శన్‌రెడ్డి రైతు కుటుంబం నుంచి వచ్చారు. న్యాయమూర్తిగా, లోకాయుక్తగా దేశానికి సేవలందించారని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.

ప్రధానితో చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీ భేటీ

భారత పర్యటనలో ఉన్న చైనా విదేశాంగశాఖ మంత్రి వాంగ్ యీ మంగళవారం ప్రధాని మోదీతో భేటీ– అయ్యారు. అనంతరం ప్రధాని ఈ మేరకు ట్వీట్ చేశ–ారు.వాంగ్ యీని కలవడం ఆనందంగా ఉంది. గతేడాది కజాన్‌లో జిన్‌పింగ్‌తో సమావేశమైనప్పటినుంచి.. ఇరుదేశాల సంబంధాలు స్థిరమైన పురోగతిని సాధించాయి. పరస్పర ప్రయోజనాలు, సున్నిత అంశాలను గౌరవించడం ద్వారా ఇది సాధ్యమైంది. చైనాలోని తియాంజిన్‌లో నిర్వహించనున్న 'షాంఘై సహకార సంస్థ' శిఖరాగ్ర సదస్సు సమయంలో జిన్‌పింగ్‌తో సమావేశం కోసం ఎదురు చూస్తున్నాను. భారత్, చైనాల మధ్య స్థిరమైన, నిర్మాణాత్మక సంబంధాలు.. ప్రాంతీయ, ప్రపంచ శాంతికి, అభివృద్ధికి దోహదపడతాయని ప్రధాని మోదీ'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు. రెండు రోజుల భారత పర్యటనలో భాగంగా భారత విదేశాంగశాఖ మంత్రి జైశంకర్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ డొభాల్ తదితరులతో వాంగ్ యీ సమావేశమైన విషయం తెలిసిందే. పరస్పర గౌరవం, సున్నితత్వం, ప్రయోజనాల ఆధారంగా ఇరుదేశాల సంబంధాలు ముందుకు సాగాలని జైశంకర్ ఆకాంక్షించారు. చైనాలో ఆగస్టు 31, సెప్టెంబర్ 1వ తేదీల్లో జరిగే ఎస్‌సీవో సదస్సుకు ప్రధాని మోదీ హాజరవుతున్నారని అజిత్ డొభాల్ అధికారికంగా ప్రకటించారు.

యూరియా రాజకీయంపై తెలంగాణ ఎంపిల ఆందోళన

రాష్ట్రాలకు యూరియా పంపుతూ.. తెలంగాణపై వివక్ష చూపుతున్నారని మండిపడ్డారు ఎంపీలు మల్లురవి, గడ్డం వంశీకృష్ణ. తెలంగాణపై కేంద్ర వైఖరికి నిరసనగా పార్లమెంటు– ఆవరణలో ఆందోళనకు దిగారు .
తెలంగాణకు మొత్తం 9 లక్షల టన్నుల యూరియా రావాల్సి ఉండగా 3 నుంచి 4 లక్షల టన్నుల యూరియా మాత్రమే ఇచ్చినట్లు– ఎంపీ గడ్డం వంశీకృష్ణ అన్నారు. ఫెర్టిలైజర్స్ పార్లమెంటరీ కమిటీ– ఛైర్మన్ క్రితీ ఆజాద్ ను సోమవారం ఎంపీలు అంతా కలిసి ఈ అంశంపై వివరించినట్లు– చెప్పారు. మంగళవారం జీరో అవర్ లో దీనిపై ప్రశ్నించనున్నట్లు– చెప్పారు. కూటమి ప్రభుత్వాలున్న రాష్ట్రాలకు యూరియా పంపుతూ.. విపక్ష పార్టీల పాలనలో ఉన్న రాష్ట్రాలపై వివక్ష చూపిస్తున్నట్లు– ఆరోపించారు.

40 అంతస్థుల భారీ రాకెట్ నిర్మాణం

నావిక్ ఉపగ్రహం, ఎన్1 రాకెట్ ప్రయోగం, అమెరికాకు చెందిన 6,500 కిలోల బరువైన కమ్యూనికేషన్ శాటిలైట్‌ను కక్ష్యలోకి చేర్చడం వంటి ప్రాజెక్టులు చేపట్టనుందన్నారు. అబ్దుల్ కలామ్ జీ తయారు చేసిన తొలిరాకెట్ 17 టన్నుల లిఫ్ట్‌ఆఫ్ బరువుతో.. 35 కిలోల ఉపగ్రహాన్ని దిగువ భూకక్ష్యకు చేర్చింది. కానీ, నేడు 75,000 కిలోల బరువైన పేలోడ్‌ను దిగువ భూకక్షయకు చేర్చడంపై పనిచేస్తున్నాం. అందుకు అవసరమైన రాకెట్ 40 అంతస్తుల భవనం అంత ఎత్తు ఉంటుందని పేర్కొన్నారు. ప్రస్తుతం భారత్‌కు కక్ష్యలో 55 ఉపగ్రహాలు ఉన్నాయని చెప్పారు. వచ్చే మూడు లేదా నాలుగేళ్లలో వీటి సంఖ్య మూడు లేదా నాలుగు రెట్లు– పెరగనుందన్నారు.
ఇస్రో ప్రస్తుతం టెక్నాలజీ డెమానిస్ట్రేషన్ శాటిలైట్ (టీడీఎస్), నౌకాదళం కోసం సిద్ధం చేసిన జీశాట్–7ఆర్ ప్రయోగించనుంది. ఇది ఇప్పటికే కక్షయలో ఉన్న జీశాట్–7 (రుక్మిణి) స్థానాన్ని భర్తీ చేయనుంది. ఉస్మానియాలో జరిగిన స్నాతకోత్సవంలో నారాయణన్‌కు గౌరవ డాక్టరేట్‌ను అందజేశారు. భారత అంతరిక్ష కార్యక్రమానికి ఆయన చేసిన సేవలకు గాను ఈ పురస్కారం లభించింది. రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా దీనిని అందుకొన్నారు.

బెట్టింగ్ యాప్‌లకు ముకుతాడు

మంత్రివర్గ సమావేశంలో ఆమోదముద్ర వేసినట్లు– సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. ఈ బిల్లును బుధవారం లోక్‌సభలో ప్రవేశపెట్టే అవకాశం ఉంది. ప్రధాని మోడీ అధ్యక్షతన మంగళవారం డిల్లీలో కేంద్ర కేబినెట్ భేటీ– అయ్యింది. ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలకు మంత్రి మండలి ఆమోద ముద్ర వేసింది. భేటీ– అనంతరం కేబినెట్ నిర్ణయాలను మంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు. ఆన్ లైన్ బెట్టింగ్‌ను ఇకపై తీవ్ర నేరంగా పరిగణించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. డిజిటల్ ప్లాట్‌ఫామ్స్ వేదికగా బెట్టింగ్‌కు పాల్పడితే శిక్ష తప్పదని, భారీ జరిమానాలు విధించే విధంగా ఆన్ లైన్ గేమింగ్ బిల్లును రూపొందించినట్లు– కేంద్రం తెలిపింది. ఇకపై ఆన్ లైన్ గేమింగ్ ఫ్లాట్‌ఫామ్స్‌పై కేంద్రమే నేరుగా నిఘా పెట్టనుంది. ఆన్ లైన్ బెట్టింగ్ యాప్స్, వెబ్‌సైట్స్ ఆగడాలకు మన దేశంలో వందల మంది ప్రాణాలు కోల్పో–యారు. చేపకు గాలం వేసినట్టు– కొత్త కస్టమర్లకు మొదట్లో రూ. వందకు రూ. రెండొందలు.. రూ. వెయ్యికి రెండు వేలు, మూడు వేలు ఇస్తూ మెల్లిగా ఊబిలోకి లాగుతున్నారు. ఈజీ మనీ కోసం అత్యాశతో కొందరు, వ్యసనాల బారిన పడి ఇంకొందరు.. పగలు, రాత్రి తేడా లేకుండా 24 గంటలు మునిగి తేలుతున్నారు. గతంలో ఈ వ్యసనం కొంతమంది యువత వరకే పరిమితమవగా..ఇప్పుడది ప్రభుత్వ ఉద్యోగులు, పోలీసులు, సాఫ్ట్వేర్ ఇంజినీర్లు, బ్యాంకర్లు..అనే తేడా లేకుండా ప్రతి రంగానికి చేరింది. ప్రతి వంద మందిలో దాదాపు 95 శాతం మంది చేతులు కాల్చుకుని, ఆర్థికంగా చితికిపోతున్నారు. డబ్బుల కోసం కొందరు అడ్డదారి తొక్కుతుండగా..అవమానంగా భావించేవారు తమ ప్రాణాలతోపాటు కుటుంబ సభ్యుల ప్రాణాలు బలి తీసుకుంటున్నారు. కేంద్ర ప్రభుత్వం ఇకపై ఈ ఆన్ లైన్ బెట్టింగ్ ఆగడాలకు అడ్డుకట్ట వేయడమే లక్ష్యంగా ఆన్ లైన్ గేమింగ్ బిల్లుకు ఆమోదం తెలిపింది. ఏదైనా పెద్ద ఘటన.. లేదంటే కుటుంబ సభ్యులు వీటి బారినపడి బలైన చోట మాత్రమే ఫిర్యాదు ఆధారంగా పోలీసులు స్పందిస్తున్నారు. లేదంటే ఇది తమ పనికాదన్నట్టు– లైట్ తీసుకుంటు–న్నారనే విమర్శలున్నాయి. పలువురు సినీ, క్రీడా ప్రముఖులు ఈ యాప్‌లను ప్రమోట్ చేసినందుకు దర్యాప్తు సంస్థల నుంచి విచారణ ఎదుర్కొంటున్నారు. ఇప్పటికే పలు రాష్ట్రాల్లో ఈ యాప్స్‌పై నిషేధం ఉంది.

బుధవారం , ఆగష్టు 20, 2025

RNI No : TELTEL/2022/85167

పద్మక్రాంతి

తెలుగు దినపత్రిక

"బంజారాల" సమస్యలు పరిష్కరించండి

- తోటకూర వజ్రేష్ యాదవ్ కు వినతి పత్రం అందించిన బంజారా ప్రతినిధులు
- బంజారా తీజ్ ఉత్సవాల్లో పాల్గొన్నందుకు కృతజ్ఞతలు

మేడిపల్లి,ఆగస్టు 19,పద్మక్రాంతి:

మేడ్చల్ నియోజకవర్గం ఇన్చార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్,బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ లను మేడిపల్లి బంజారా ప్రతినిధులు,మాజీ కార్పొరేటర్లు భూక్య సుమన్,సుభాష్ నాయక్,మార్కెట్ కమిటీ చైర్మన్ భీమా నాయక్,చంద్రభాను నాయక్ తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి తీజ్ పండుగ ఉత్సవాలకు విచ్చేసినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసి,బంజారాల పలు సమస్యలపై చర్చించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో గణేష్ నాయక్, సన్నీ నాయక్,మంజిలాల్ నాయక్, అనూప్,నాయక్,గుగులోత్ జీవన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

పీర్జాదిగూడ లోతట్టు ప్రాంతాలలో తుంగతుర్తి రవి పర్యటన

- వరద ముంపు ప్రాంతాలలో నూతన డ్రైనేజ్ లను నిర్మించండి
- వర్షపు నీరు నిలవకుండ శాశ్వత చర్యలు తీసుకోవాలి
- సంబంధిత అధికారులకు తుంగతుర్తి రవి విజ్ఞప్తి

మేడిపల్లి,ఆగస్టు 19,పద్మక్రాంతి:

గత కొద్దిరోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పలు కాలనీలు జలమయమై ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు.ఈ నేపథ్యంలో పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి లోతట్టు ప్రాంతాలలో పర్యటించి,ప్రజా సమస్యలను ప్రత్యక్షంగా అడిగి తెలుసుకున్నారు.అదేవిధంగా డ్రైనేజీలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని,లోతట్టు ప్రాంతాలలో డ్రైనేజీల వెడల్పు పెంచుతూ, అవసం-మైన చోట నూతన డ్రైనేజీ పైప్ లైన్ లు వేయాలని,వర్షం నీరు నిలవకుండా శాశ్వత చర్యలు తీసుకోవాలని సంబంధిత ఏఈ,ఇతర వర్కింగ్ ఇన్స్పెక్టర్లకు తుంగతుర్తి రవి సూచించారు. అంతేకాకుండా డెంగ్యూ, మలేరియా, వంటి వ్యాధులు రాకుండా ప్రజలు కూడా తమ పరిసరాలలో వర్షపు నీరు నిలవకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలని తుంగతుర్తి రవి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో పలువురు, అధికారులు మున్సిపల్ సిబ్బంది వివిధ కాలనీలా అధ్యక్ష,కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

ఆమనగల్ తహసిల్దార్ కార్యాలయంలో ఏసీబీ అధికారులు దాడులు...

పద్మక్రాంతి, ఆగస్టు 19, (కల్వకుర్తి ప్రతినిధి):

ఆమనగల్ తహసిల్దార్ లలిత,సర్వేయర్ కోట రవి ఏసీబీ వలలో చిక్కుకున్నారు. రైతు భూమి రిజిస్ట్రేషన్ పూర్తి చేసినందుకు,బాధితుడి అమ్మమ్మ పేరుపై ఉన్న భూమిని తన పేరుపై రిజిస్ట్రేషన్ చేయడానికి,కొన్ని కరెక్షన్స్ కొరకు తహసీల్దార్ లలిత, సర్వేయర్ కోట రవి ఫిర్యాదు దారుడి నుంచి రూ.50 వేలు లంచం డిమాండ్ చేసినట్లు హైదరాబాద్ ఏసిపి శ్రీధర్ పేర్కొన్నారు.ఫిర్యాదుదారుడు నుండి గత నెల 29న తహసీల్దార్ లలిత రూ. 50 వేలు తీసుకున్నట్లు,మరో 50,000 డిమాండ్ చేయడం,అదే విధంగా సర్వేయర్ కోట రవి రూ 50,వేలు డిమాండ్ చేయడంతో ఫిర్యాదుదారుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. మంగళవారం ఉదయం ఏసీబీ అధికారులు,కందుకూరు ఆర్డీవో జగదీశ్వర్ రెడ్డి ఆమనగల్ తహసిల్దార్ కార్యాలయానికి చేరుకుని విచారణ చేపట్టారు. విచారణలో తహసీల్దార్ సర్వేయర్ లంచం తీసుకున్నట్లు రుజువు కావడంతో అరెస్టు చేసి రిమాండ్ కు తరలింస్తునట్లు అధికారులు తెలిపారు.

ఈ ప్రభుత్వ ఉద్యోగులైన లంచం అడిగిన సందర్భంలో ప్రజలు నిర్మోహమాటంగా 1064 కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలని ఏసీపీ శ్రీధర్ తెలిపారు.ఫిర్యాదుదారుని పేరు.వివరాలు గోప్యంగా ఉంచబడతాయని ఆయన తెలిపారు.ఏసీబీ అధికారుల దాడులతో రైతులు తమ సమస్యలను సైతం పరిష్కరించాలని ఏసీబీ అధికారులకు విన్నవించుకున్నారు. మంగళవారం రాత్రి ఆమనగల్లు లోనే ఉంటామని ఫిర్యాదుదారులు నిర్మొహమాటంగా ఫిర్యాదు చేయాలని ఆయన అన్నారు.

మృతురాలు కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటా

- సింగల్ విండో చైర్మన్ జూపల్లి భాస్కర్ రావు

పద్మక్రాంతి, ఆగస్టు 19, (కల్వకుర్తి ప్రతినిధి) :

చారకొండ మండలం జూపల్లి గ్రామానికి చెందిన కడారి జంగమ్మ ఇటీవల అనారోగ్యంతో బాధపడుతు మరణించడం జరిగింది.విషయం తెలుసుకున్న బి ఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సింగల్ విండో చైర్మన్ జూపల్లి భాస్కర్ రావు స్థానిక నాయకులతో కలిసి కుటుంబ సభ్యులను పమర్శించారు. అనంతరం జంగమ్మ కుటుంబానికి 10,000 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గణేష్ మండపం నిర్వాహకులు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలి

- గణేష్ నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలని
- వినాయక మండప నిర్వాహకులకు సిఐ గోవిందరెడ్డి విజ్ఞప్తి

మేడిపల్లి,ఆగస్టు 19,పద్మక్రాంతి:

రాబోయే వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా మేడిపల్లి మండల పరిధిలోని వినాయక మండపాల నిర్వహకులు మండపాల ఏర్పాటుకు అనుమతుల కోసం దరఖాస్తులను ఆన్లైన్ ద్వారా మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని.ప్రతి నిర్వాహకుడు https://Policeportal.tspolice.gov.in ఆన్లైన్ పోర్టల్ ద్వారా నిర్దిష్ట గడువులోపల దరఖాస్తు చేసుకోవాలన్నారు.అవసం-మైన అన్ని పత్రాలను (ఆధార్,నిర్వాహక సంఘం వివరాలు, మండప స్థలం వివరాలు మొదలైనవి) అప్లోడ్ చేయాలి.అందరూ సకాలంలో దరఖాస్తు చేసుకొని,శాంతియుతంగా,భక్తి భావంతో వినాయక చవితి ఉత్సవాలు జరుపుకోవాలని మేడిపల్లి సిఐ గోవిందరెడ్డి వినాయక మండప నిర్వహకులకు విజ్ఞప్తి చేశారు.

పిజేటీఎయులో ప్రారంభమైన అగ్రికల్చర్, వెటర్నరీ, ఉద్యాన యూజీ కోర్సుల మొదటి విడత కౌన్సిలింగ్

పద్మక్రాంతి ఆగస్టు 19 (రాజేంద్రనగర్, ప్రతినిధి):

2025-26 విద్యా సంవత్సరానికి ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, పీవీ నరసింహారావు వెటర్నరీ విశ్వవిద్యాలయం, శ్రీ కొండా లక్ష్మణ్ ఉద్యాన విశ్వవిద్యాలయంలోని వివిధ యూజీ కోర్సులలో ప్రవేశాలకు మొదటి దశ కౌన్సిలింగ్ మంగళవారం ప్రారంభమైంది. రాజేంద్రనగర్ లోని వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో జరుగుతున్న ఈ కౌన్సిలింగ్ కు పిజేటీఎయు రిజిస్ట్రార్ డాక్టర్ జిఇసిహెచ్ విద్యాసాగర్ ముఖ్యఅతిథిగా హాజరై లాంచనంగా ప్రారంభించారు. తెలంగాణ ఇఎపిసెట్ - 2025 లో 221 ర్యాంకు సాధించిన పిడిశెట్టి వర్ణిత కు రాజేంద్రనగర్ లోని వెటర్నరీ కళాశాలలో బివిఎస్ సీలో ప్రవేశం కల్పిస్తూ వెటర్నరీ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ శరత్ చంద్రతో కలిసి ఆయన ధ్రువపత్రాన్ని అందజేశారు. 262వ ర్యాంకు పొందిన రిగ్వేద్ రాజేంద్రనగర్ వ్యవసాయ కళాశాలలో ప్రవేశం పొందాడు. అలాగే 273 ర్యాంకర్ సత్యనారాయణ రెడ్డి, 276 ర్యాంకర్ మధుమిత, 316 ర్యాంకర్ ఆర్. మధుమిత, 362 ర్యాంకు పొందిన ఎస్. హరిచందన వరుసగా రాజేంద్రనగర్ లోని వెటర్నరీ కళాశాల మరియు రాజేంద్రనగర్ వ్యవసాయ కళాశాలల్లో ప్రవేశం పొందారు.ఈ సందర్భంగా రిజిస్ట్రార్ డాక్టర్ విద్యాసాగర్ మాట్లాడుతూ... తాము ఈ మూడు విశ్వవిద్యాలయాల్లోని కోర్సుల్లో చివరి సీటు నిండే వరకు కౌన్సిలింగ్ నిర్వహిస్తామన్నారు. వ్యవసాయ అనుబంధ కోర్సులలో ఎంత కష్టపడి చదివితే అంత ఫలితం ఉంటుందని చెప్పారు. గుర్తింపు ఉన్న విశ్వవిద్యాలయాలు, కళాశాలలోనే చేరి మీ డిగ్రీలకు విలువను జోడించుకోవాలని ఆయన సూచించారు.తెలంగాణలో కేవలం ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయానికి మాత్రమే ఐసీఎఆర్ గుర్తింపు ఉందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ, ఉద్యాన, వెటర్నరీ విశ్వవిద్యాలయాల అధికారులు డాక్టర్ ఈశ్వరి, డాక్టర్ ఝాన్సీరాణి, డాక్టర్ రమణారావు, డాక్టర్ శ్రీనివాసన్, డాక్టర్ శరత్ చంద్ర, డాక్టర్ ఉదయ్ కుమార్, డాక్టర్ జయలక్ష్మి తో పాటు వ్యవసాయ విశ్వవిద్యాలయం పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ మల్లారెడ్డి పాల్గొన్నారు.వ్యవసాయ, అనుబంధ కోర్సుల కు ఉన్న ఉపాధి, ఉన్నత విద్యా అవకాశాల గురించి వివరించారు. ఈ నెల 23 వరకు మొదటి విడత కౌన్సెలింగ్ కొనసాగుతుంది.

ఏడుపాయలో నీటి ప్రవాహం పరిశీలన

పాపన్నపేట,ఆగస్టు 19 (పద్మక్రాంతి)

ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మెదక్ జిల్లా ఏడుపాయల వనదుర్గమ్మ ఆలయాన్ని,వనదుర్గా ప్రాజెక్ట్ వరద పరిసర ప్రాంతాలను మంగళవారం మెదక్ ఎస్పీ శ్రీనివాస రావు సిబ్బందితో కలిసి పరిశీలించారు. అధికారుల సూచనల మేరకు విధులు నిర్వహించాలని సిబ్బందికీ ఆదేశించారు.ఇటీవల కురుస్తున్న వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. మెదక్ రూరల్ సిఐ రాజశేఖర్ రెడ్డి,ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ తదితరులు ఉన్నారు.

తాండూర్ మున్సిపల్ కార్యాలయంలో ఏసీబీ దాడులు.

ఏసీబీ దాడుల్లో పట్టుబడ్డ ఆర్ఐ రమేష్.

వికారాబాద్, ఆగస్టు 19, (పద్మక్రాంతి ప్రతినిధి):

వికారాబాద్ జిల్లా తాండూరు మున్సిపల్ కార్యాలయంలో రూ.15000 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు తాండూర్ మున్సిపల్ సీనియర్ అసిస్టెంట్ బి.రమేష్ పట్టుబడ్డారు.

ఆదివాసీ గిరిజన హాస్టల్ వర్కర్లకు పెండింగ్ వేతనాలు చెల్లించాలి.

వెలిశాల క్రిష్ణమాచారి యూనియన్ జిల్లా సహాయక కార్యదర్శి.

కొమరం భీమ్ ఆసిఫాబాద్, ఆగస్టు 19,(పద్మక్రాంతి ప్రతినిధి):

కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కలెక్టరేట్ లోని రమాదేవి గిరిజన జిల్లా అభివృద్ధి అధికారి కి మరియు జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే కి తెలంగాణ గిరిజన ఆశ్రమ పాఠశాలలు మరియు ఔట్సోర్సింగ్, డైలీ వేజ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో, గిరిజన హాస్టల్ వర్కర్ల పెండింగ్ లో ఉన్న ఏడు నెలల బకాయి వేతనాలు చెల్లించాలని అని,పెండింగ్ లో ఉన్న సమ్మర్ క్యాంపు వేతనాలు కూడా చెల్లించాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది. దీనికి స్పందించిన డిటిడిఓ మరియు జిల్లా కలెక్టర్ త్వరలోనే మీ సమస్య పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. జిల్లా కలెక్టర్ తమ చరవాణి ద్వార ఐటిడిఏపిఓ కి ఫోన్లో వర్కర్ల సమస్యలన్ని తెలుపడం జరిగింది. త్వరలోనే జిల్లా కలెక్టర్ గెజిట్ వేతనాలు చెల్లించనున్నామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన వెలిశాల క్రిష్ణమాచారి తెలంగాణ గిరిజన ఆశ్రమపాఠశాలలు మరియు డైలీవెజ్,ఔట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా సహాయక కార్యదర్శి మాట్లాడుతూ గిరిజన హాస్టల్స్ వర్కర్లకు గత ఏడు నెలలుగా వేతనాలు పెండింగ్ లో ఉండడం వలన తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని,ఇన్ని రోజులైన పట్టించు కోకుండ జిల్లా అధికారయంత్రాంగం మొద్దు నిద్రలో ఉందని మెలుకువకు వచ్చి వర్కర్ల పై దృష్టి సారించాలని అన్నారు. వెంటనే స్పందించి పెండింగ్ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. పెండింగ్ లో ఉండడం వలన పొలాల పండుగ, గిరిజన ఆదివాసులు జరుపుకునే ఒక ముఖ్యమైన పండుగ ఈ పండుగకు పిల్లలు సైతం పస్తులు ఉన్నటువంటి పరిస్థితి ఈ ప్రభుత్వంలో ఎదురైందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పొలాల పండుగకి కార్మికులను,కార్మిక కుటుంబాలను పస్తులు ఉంచకుండా వెంటనే స్పందించి పెండింగ్ వేతనాలు చెల్లించాలని, లేనిపక్షంలో ఆందోళన వ్యక్తం చేస్తామని హెచ్చరించారు. వర్కర్లు అతి తక్కువ వేతనాలు తీసుకున్నటువంటి పరిస్థితి ఈ రాష్ట్రంలోనే ఉందని కనీస వేతనం 26000 రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాలు కల్పించాలని సంవత్సరానికి రెండు జతల యూనిఫాం లు ఇవ్వాలని మరియు 12 నెలల వేతనం చెల్లించాలని అన్నారు. ఉద్యోగ భద్రత కల్పించాలని అన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కావున వెంటనే జిల్లా కలెక్టర్ గ జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి మరియు పై స్థాయి అధికారులు స్పందించి జిల్లా కలెక్టర్ గెజిట్ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు.పోలాల అమావాస్య సంధర్భంగా ఆదివాసీ గిరిజన హాస్టల్ వర్కర్లకు పెండింగ్ వేతనాలు చెల్లించకుంటే రానున్న రోజుల్లో ఈ రాష్ట్ర ప్రభుత్వానికీ అమావాస్య చీకటేనని హెచ్చరించారు. ఈ కార్యక్రమానికి సీఐటీయూ జిల్లా అధ్యక్షులు రాజేందర్ మరియు తెలంగాణ గిరిజన ఆశ్రమ పాఠశాలలు మరియు ఔట్సోర్సింగ్, డైలీ వేజ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు టేకం ప్రభాకర్,జిల్లా అధ్యక్షులు ఆడ శ్యామ్ రావు, జిల్లా కోశాధికారి మరప రాంబాయి, ఉపాధ్యక్షులు ప్రేమ దాస్, అరిగేల కోటయ్య, సంతోష్, జంగు దేవి,సముద్ర భాయి, జంగుదేవీ, నాగేశ్వరీ, శేఖర్, దిల్ దిల్దార్, కుడిమెత సంతోష్ , కన్ను బాయి, ఇతరులు పాల్గొన్నారు.

RNI No : TELTEL/2022/85167
పద్మక్రాంతి
(వాస్తవాలు వెలుగులోకి) తెలుగు దినపత్రిక

ప్రమాదకరంగా ఉన్న బండరాళ్లను తొలగించాలి

■ సిపిఐ గండిపేట్ మండల కార్యదర్శి మల్లేష్

పద్మక్రాంతి ఆగస్టు 19 (రాజేంద్రనగర్, ప్రతినిధి):

నార్సింగి మున్సిపల్ పరిధిలోని ఔటర్ రింగ్ రోడ్డు సర్వీస్ రోడ్డు మార్గంలోని మంచిరేవుల నుంచి అప్ప జంక్షన్ వరకు వెళ్లే రహదారి ప్రమాదకరంగా ఉన్న బండరాళ్లను తొలగించాలని సిపిఐ గండిపేట్ మండల కార్యదర్శి మల్లేష్ డిమాండ్ చేశారు. ప్రమాదకరక ఉన్న బండ రాళ్లలను తక్షణమే తొలగించాలని కోరుతూ నార్సింగ్ మున్సిపల్ కమిషనర్ కు సిపిఐ బృందం సభ్యులు మంగళవారం వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మల్లేష్ మాట్లాడుతూ గత సంవత్సరంలో పడ్డ బండ రాళ్లను మాత్రమే తీసివేశారని, గత నాలుగు ఐదు రోజుల క్రితం వర్షాలకు భారీ బండరాయి దొర్లుతూ వచ్చి రోడ్డులో పడ్డటంతో పెను ప్రమాదం తప్పింది. పది రోజుల నుంచి ఎడతెరిపి లేకుండా పడుతున్న వర్షాలకు మంచిరేవుల రోడ్డు మార్గంలో బండ రాళ్లు ఊడి పడుతున్న రాళ్లను మాత్రమే తీసివేస్తున్నారు. ప్రమాదకరంగా ఉన్న బండరాలని యధావిధిగా ఉంచడంతో వర్షాలు కురుస్తున్న సమయంలో పడుతున్నాయి. ప్రమాదకరంగా ఉన్న బండ రాళ్లను తక్షణమే తీసివేయాలని గండిపేట్ మండల సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో నార్సింగి మున్సిపల్ కమిషనర్ కు, హెచ్ఎండిఏ లో అధికారులకు వినతిపత్రం సమర్పించామన్నారు.సర్వీస్ రోడ్లో బండరాళ్లు ప్రమాదకరంగా ఉన్న బండరాళ్లను వెంటనే తీసివేసి ప్రజల ప్రాణాలను కాపాడాలని లేనిచో పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో శంకరయ్య, బాబురావు, శ్రీకాంత్, ప్రకాష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం

పద్మక్రాంతి, ఆగస్ట్ 19, (సంగారెడ్డి జిల్లా ప్రతినిధి):

ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సంగారెడ్డి కలెక్టరేట్లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టిజిఐఐసి చైర్ పర్సన్ నిర్మల జగ్గారెడ్డి, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలన చేసి ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ సమావేశాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా టిజిఐఐసి చైర్ పర్సన్ నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ ... ఫోటోగ్రఫీ జర్నలిజం ద్వారా ప్రజల్లో చైతన్యం పెరుగుతోందని అన్నారు. మన జీవితంలోని మధుర జ్ఞాపకాలను ఎప్పటికీ భద్రపరిచేది ఫోటోగ్రఫీ మాత్రమేనని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య అన్నారు. జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ మాట్లాడుతూ ... ఫోటోగ్రఫీ అనేది ఒక విలువైన సామాజిక సాధనం. ఇది సమాజాన్ని కదిలించే శక్తిని కలిగి ఉందని చెప్పారు. అంతకుముందు జిల్లా ఫోటోగ్రఫీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ను ముఖ్య అతిథులు సందర్శించి, అక్కడ ప్రదర్శించిన చిత్రాలను అభినందించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)చంద్రశేఖర్, టి జి ఒ జిల్లా అధ్యక్షులు వైద్యనాథ్, టియుడబ్ల్యూజె రాష్ట్ర ఉపాధ్యక్షులు ఫైజల్, టి యు డబ్లు జె జిల్లా అధ్యక్షులు యాదగిరి, వివిధ జర్నలిస్ట్ సంఘాల ప్రతినిధులు, పాత్రికేయులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

గంధమల్ల చెరువు వద్ద పూజలు చేసిన ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య.

పద్మక్రాంతి, యాదగిరిగుట్ట:

యాదాద్రి భువనగిరి జిల్లాలో ఈమధ్య కురుస్తున్న వర్షాలకు చెరువులు నిండి మత్తడిలు దుకుతున్నాయి. తుర్కపల్లి మండలంలో అతిపెద్ద చెరువు గంధమల్ల చెరువు అలుగు పారుతుంది. దీంతో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య గంగమ్మకు, చీర, కుంకుమ, పసుపు సమర్పించి, హారతులిచ్చి, కొబ్బరి కాయలు కొట్టి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..తెలంగాణ ప్రభుత్వంలో రైతులందరూ సుఖసంతోషాలతో ఉండాలని, వర్షంలేని సమయంలో నగరూల చెరువును, మిగతా చెరువుల నింపామని గుర్తు చేశారు.
వరణ దేవుడు కరుణించి వర్షం సమృద్ధిగా పడి చెరువులన్నీ నిండి అలుగు పారడం సంతోషంగా ఉందన్నారు.

సబ్ జూనియర్ , జూనియర్ యోగాసనా క్రీడాకారుల ఎంపికలు.

జిల్లా యోగాసనా స్పోర్ట్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కేసరి ఆంజనేయులు గౌడ్.

కొమరం భీమ్ ఆసిఫాబాద్, ఆగస్టు 19,(పద్మక్రాంతి ప్రతినిధి):

జిల్లా సబ్ జూనియర్ , జూనియర్ యోగాసన విడుదల పోటీలకు ఎంపికలు ఈనెల 23వ తేదీన కొమరం భీమ్ జిల్లా, జిల్లా యోగాసనా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆసిఫాబాద్ మోడల్ స్కూల్ నందు సబ్ జూనియర్ మరియు జూనియర్ (బాలుర మరియు బాలికల) విభాగానికి యోగాసన ఎంపికలు నిర్వహిస్తున్నామని జిల్లా అధ్యక్షులు కేసరి ఆంజనేయులు గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగాలో యువతకు విద్య, ఉద్యోగాల అవకాశాలు,రిజర్వేషన్లు కల్పించబడ్డాయని, మానసిక శారీరక దృఢత్వం ఏకాగ్రతను సాధించి, రాష్ట్ర,జాతీయ స్థాయిలలో పతకాలు సాధించాలని జిల్లా అధ్యక్షులు కేసరి ఆంజనేయులు గౌడ్ మరియు ప్రధాన కార్యదర్శి కొలిపాక కిరణ్,ఆర్గనైజింగ్ సెక్రటరీ ఏడుకొండలు తెలిపారు.

ఈ పోటీలో ఆసక్తిగల అభ్యర్థులు ఆసిఫాబాద్ మోడల్ స్కూల్ లో ఉదయం 08.30గంటలకు రిపోర్ట్ చేయవలెను అని తెలిపారు.

ఎంపికలు ఈ క్రింది
విభాగాల్లో జరుగుతాయి: 10ం %శీ% 14 సంవత్సరాలు (బాలురు మరియు బాలికలు),
14ం %శీ% 18 సంవత్సరాలు (బాలురు మరియు బాలికలు),
ఎంపికలు ఈ కేటగిరీలలో నిర్వహించబడతాయి:
ట్రెడిషనల్ యోగాసన
ఫార్వర్డ్ బెండింగ్ యోగాసన,
బ్యాక్ బెండింగ్ యోగాసన,
ట్విస్టింగ్ యోగాసన,
లెగ్ బ్యాలెన్స్ యోగాసన,
హ్యాండ్ బ్యాలెన్స్ యోగాసన,
ఆర్టిస్టిక్ యోగాసన సింగల్,
ఆర్టిస్ట్ యోగాసన ఫెయిర్, రిథమిక్ యోగాసన ఫెయిర్,

సూచనలు:
పోటీలో పాల్గొనేవారు ముందు రోజు రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకొని ఉండాలి, స్పాట్ రిజిస్ట్రేషన్ సదు-పాయం లేదు.
ఈ పోటీల్లో మెరుగైన ప్రతిభ కనబరిచిన వారు ఆగస్టు 5 నుండి 7 తేదీలలో నిర్మల్ జిల్లాలో నిర్వహించబోయే రాష్ట్రస్థాయి యోగాసన ఛాంపియన్షిప్కు ఎంపికవుతారు తెలిపారు.
ఇతర వివరాలకు క్రింద ఇచ్చిన నంబర్లను సంప్రదించగలరని తెలిపారు.
ఏడుకొండలు సార్ - 97040 10779,
కేసరి ఆంజనేయులు గౌడ్ - 9908288903,
అలేఖ్య -8096923672.

చలో గచ్చిబౌలి లిడ్ క్యాప్ భూముల ఆక్రమణలను అడ్డుకుందాం.

■ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ.

వికారాబాద్, ఆగస్టు 19, పద్మక్రాంతి ప్రతినిధి:

ఉస్మానియ యూనివర్సిటీ రాంరెడ్డి డిస్టెన్స్ మినీ కాన్ఫరెన్స్ హాల్లో తెలంగాణ చర్మకారుల సంఘాల జేఏసీ చైర్మన్ డాక్టర్ ఆరేపల్లి రాజేందర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి పద్మశ్రీ మందకృష్ణ మాదిగ లిడ్ క్యాప్ భూముల ఆక్రమణపై సమీక్షా సమావేశంలో పాల్గొన్నారు. లిడ్ క్యాప్ భూములు మాదిగల ఆర్థిక అభివృద్ధి కోసం అప్పట్లో తెలుగు దేశం ప్రభుత్వంలో చంద్రబాబు నాయుడు, తెన్నేటి కృష్ణ ప్రసాద్ ఐపిఎస్ సారధ్యంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తెలంగాణలో దాదాపు 5,000 ఎకరాలు పరిశ్రమలు నిర్మించడానికి భూములను కేటాయించారు. కానీ గత ప్రభుత్వము అప్పన్ భూములను ప్లేగ్రౌండ్ లోకి, స్మశాన వాటికలకు, రైతు వేదికలకు ఉపయోగిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే ఆ భూములన్నీ దళితులకు తిరిగి ఇప్పిస్తామని చేవెళ్ల డిక్లరేషన్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట ఇచ్చారని గుర్తు చేశారు. మళ్ళీ గత ప్రభుత్వంలాగా గచ్చిబౌలిలోని 5.16 గుంటల భూమిని యూనిట్ మాల్ కోసం ఉపయోగిస్తున్నారని విమర్శించారు. మాదిగ లకు, వేరే ఉత్పత్తులకు వాణిజ్య సముదాయాలకు, ప్రభుత్వ కార్యాలయాలకు లిడ్ క్యాప్ భూములను ఉపయోగిస్తున్నారని మాదిగల వాటా ఎంత? దాంట్లో వచ్చే మా రెవెన్యూ ఎంత? గతంలో కూడా కరీంనగర్, సిద్దిపేటలో భూములను ప్రభుత్వం తీసుకున్నప్పుడు తానే దగ్గరుండి మరి వాటిని ఆక్రమించకుండా చూశానని చెప్పారు. లిడ్ క్యాప్ భూములను ఎవరు ఆక్రమించిన దానికి నేను ఎల్లవేళలా పోరాడి మాదిగ, మాదిగ ఉపకులాలకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో తెలంగాణ చర్మకారుల సంఘాల జేఏసీ కన్వీనర్ మొలుగు రాజు, మాదిగ మేధావుల ఫోరం సలహాదారులు పల్లెల వీరస్వామి, ఉపాధ్యక్షులు ఎ. సాయిబాబా, ట్రెజరర్ రాంబాబు, తెలంగాణ చర్మకారుల సంఘాల జేఏసీ కో కన్వీనర్ జాన్ దర్శనం, ట్రెజరర్ గుమ్మడి సతీష్, ఎస్సి పిడబ్ల్యూ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ పిల్లోడి లక్ష్మయ్య, విక్కీ ప్రెసిడెంట్ రాజ్ కుమార్, సెక్రటరీ బక్క నరసింహ, అడ్వకేట్ మాణిక్యరావు, తెలంగాణ లెదర్ పరిశ్రమల ఉత్పత్తులల ప్రెసిడెంట్ చంద్రగిరి సత్యనారాయణ, జమ్మికుంట లెదర్ పార్క్ జిల్లా అధ్యక్షులు రామంచ రాజారామ్,సెక్రటరీ రమేష్, చిట్యాల మొగిలి, జోస్ కొండయ్య, పోలిశెట్టి, వరంగల్ స్టేషన్ ఘనపూర్ ఆర్టిజన్స్ కుమారస్వామి, మహిళలు విజయ, రమ, మంచిర్యాల జిల్లా మండమర్రి నుండి కట్టల శంకర్, లింగాపూర్ లిడ్ క్యాప్ సొసైటీ అధ్యక్షులు సంతోష్ కుమార్,రాజు, మాస్టర్ ట్రైనర్స్ తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంత వాతావరణంలో గణేష్ ఉత్సవాలను జరుపుకోవాలి

■ శంషాబాద్ జోన్ డీసీపీ బి. రాజేష్
■ శంషాబాద్ జోన్ అడిషనల్ డీసీపీ పూర్ణచందర్ రావు
■ శంషాబాద్ డివిజన్ ఏసిపి శ్రీకాంత్ గౌడ్

పద్మక్రాంతి ఆగస్టు 19 (రాజేంద్రనగర్, ప్రతినిధి):

ప్రశాంత వాతావరణంలో గణేష్ ఉత్సవాలను జరుపుకోవాలని శంషాబాద్ జోన్ డీసీపీ బి. రాజేష్ అన్నారు.రాబోయే గణేష్ చతుర్థి దృష్ట్యా వినాయక చవితి పండుగ నుంచి నిమజ్జనం రోజు వరకు జరిగే గణేష్ విగ్రహ ప్రతిష్టాపన %ద% ఊరేగింపు, నిమజ్జనం సమయంలో చేయవలసినవి మరియు చేయకూడని వాటి గురించి శంషాబాద్ జోన్ డిసిపి కార్యాలయంలో యందు వినాయక మండపాల నిర్వాహకులకు అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శంషాబాద్ జోన్ డీసీపీ బి. రాజేష్, శంషాబాద్ జోన్ అడిషనల్ డీసీపీ పూర్ణచందర్ రావు, శంషాబాద్ డివిజన్ ఏసిపి శ్రీకాంత్ గౌడ్, శంషాబాద్ మున్సిపాలిటీ కమిషనర్ బి సుమన్ రావుతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా శంషాబాద్ జోన్ డీసీపీ బి. రాజేష్ మాట్లాడుతూ...... త్వరలో జరగబోయే గణేష్ ఉత్సవాల గురించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మరియు భారతదేశ సాంస్కృతిక సాంప్రదాయాలన్నీ కాపాడాలని అదేవిధంగా ముందు తరానికి స్ఫూర్తిదాయకంగా చేయాలన్నారు. విగ్రహ ప్రతిష్ట తనకు సంబంధించిన వివాదాస్పద స్థలాలు గుర్తించాలని, పెద్ద విగ్రహాల డేటా సేకరించాలని, విగ్రహాల తయారీ మరియు అమ్మకపు కేంద్రాలను గుర్తించాలని, విగ్రహాల అమ్మకం జరిపే ప్రాంతాల్లో క్రేన్ లను అందుబాటులో ఉంచాలని, అన్ని విగ్రహాలకు జియో టాకింగ్ చేయాలని తెలియజేశా-రూ. మండపాల వద్ద పృథ్వసిగా అగ్నిమాపక యంత్రాలు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. శంషాబాద్ జోన్ అడిషనల్ డీసీపీ పూర్ణచందర్ రావు వినాయక మండపాల వద్ద విగ్రహ ఇన్చార్జి కమిటీల ఫోన్ నెంబర్లు సేకరించాలని, మండపాల వద్ద సరైన లైటింగ్ వ్యవస్థ ఏర్పాటు చేసుకోవాలని,వినాయక మండపాల వద్ద సీసీ కెమెరాలు పెట్టుకోవాలని మరియు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిర్వాహకులు బాధ్యత వహించాలన్నారు. వినాయక మండపాల వద్ద డీజే సౌండ్స్ వినియోగించరాదని మరియు శాంతియుతంగా సాంప్రదాయ బద్ధంగా గణేష్ ఉత్సవాలను జరుపుకోవాలన్నారు. మన ఆచారాలను మన సాంప్రదాయాలను ప్రతి ఒక్కరు గౌరవించే విధంగా ఉండాలని ఆయన సూచించారు. ఈసందర్భంగా శంషాబాద్ డివిజన్ ఏసిపి శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ..... మండపాల నిర్వాహకులు ఏదైనా సమస్య ఉంటే తక్షణమే స్థానిక పోలీసులకు తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఎస్ఐలు, ఎఎస్ఐలు, పోలీస్ సిబ్బంది,మండపాల నిర్వాహకులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే మా ప్రభుత్వ లక్ష్యం.

■ ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి.
■ ఊర్కొండలో రేషన్ కార్డుల పంపిణీ.

ఊర్కొండ, ఆగస్టు 19 (పద్మక్రాంతి):

రాష్ట్రంలోని పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమనీ జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి స్పష్టం చేశారు. ఊర్కొండ మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన రేషన్ కార్డు పంపిణీ కార్యక్రమంలో పాల్గొని ఆయన ప్రసంగించారు.
మా ప్రభుత్వానికి పేదల సంక్షేమమే ప్రథమ కర్తవ్యమన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరి ఇంటికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరేలా కృషి చేస్తున్నామని చెప్పారు. రేషన్ కార్డు కేవలం ఒక పత్రం కాదు, ఇది పేద కుటుంబానికి భరోసా, భవిష్యత్తుకు ఆర్థిక బలం. పేదల ఆకలి తీర్చడంలో కాకుండా, వారి జీవన ప్రమాణాలు మెరుగుపడుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.
గత 10 సంవత్సరాల బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఒక్క రేషన్ కార్డు మంజూరు చేయలేదని విమర్శిస్తూ, అర్హులు ఎన్నో ఏళ్లు ఎదురుచూసినా దరఖాస్తులు పెండింగ్లోనే ఉన్నాయని గుర్తుచేశారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అర్హులందరికీ న్యాయం జరుగుతోందని తెలిపారు. ఊర్కొండ మండలానికి 163 కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయడం, 1619 పాత రేషన్ కార్డుల్లో ఆడిషన్ పూర్తయ్యాయని వివరించారు. ఇప్పటికే గుడియాన్ పల్లి, మాధారం గ్రామాలకు 12 లక్షల నిధులతో అంగన్వాడి భవనాలు మంజూరు,కొల్లాపూర్ సభ అనంతరం సీఎం ఊర్కొండ మండలంలోని ప్రతి గ్రామానికి కావలసిన అభివృద్ధి పనులపై ప్రైవేట్ సర్వే చేయించాలని ఆదేశించారని గుర్తుచేశారు. మండల అభివృద్ధికి పెద్దఎత్తున నిధులు తీసుకొస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో ఆర్డీవో, ఎమ్మార్వో, స్థానిక ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

RNI No : TELTEL/2022/85167
పద్మక్రాంతి
(వాస్తవాలు వెలుగులోకి) తెలుగు దినపత్రిక

తెలంగాణ బోనాల పండగకి 600 సంవత్సరాల చరిత్ర

- మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మీనరసింహారెడ్డి.



పద్మక్రాంతి, ఆగస్టు 19, (కల్వకుర్తి ప్రతినిధి):

కడ్తాల్ గ్రామపంచాయతీ పరిధిలో నాలుగు రోజులపాటు జరిగే బోనాల ఉత్సవాలు అత్యంత అంగరంగ వైభవంగా జరుగుతున్నాయని కడ్తాల్ మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మీనరసింహారెడ్డి తెలిపారు. మంగళవారం శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి బోనాల సందర్భంగా ఉదయం ఆలయంలో ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు మరియు గ్రామ పెద్దలతో కలిసి అమ్మవారి అభిషేక కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలునిర్వహించారు.గ్రామంలో వర్షాలు విరివిగా కురవాలని, పాడి పంటలతో గ్రామం కలకలలాడాలని, గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో ఆర్థికాభివృద్ధి చెందాలని,గ్రామ ప్రజలు పూర్తి ఆరోగ్యంతో ఉండాలని అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ దైవభక్తితో బోనాల కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని తెలంగాణ సంస్కృతికి ప్రత్యేకమైన గుర్తింపు ఉందని మన సంస్కృతికి విశిష్ట ప్రతీక బోనాలని తెలియజేశారు. తెలంగాణ బోనాల పండగకి 600 సంవత్సరాల చరిత్ర ఉందని తెలిపారు. దేవాలయం దగ్గర మౌలిక సదుపాయాల ఏర్పాటుకు 5,000 రూాల ఆలయ కమిటీకి అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి గురిగళ్ళ లక్ష్మయ్య. మంకీ శ్రీను. శ్రీరాములు.కంద నర్సింహ. జంగయ్య. మంకీ మహేష్. ముస్లి మహేష్. చంద్రయ్య. సిద్దిగారి వెంకటేష్. సిద్దిగారి సురేష్.ప్రశాంత్.రాము. నాగార్జున. కరుణాకర్.శ్రీశైలం. పుల్లయ్య మహిళలు తదితరులు ఉన్నారు.

అవురుపల్లి లో అంగరంగ వైభవంగా ఎల్లమ్మ బోనాలు

పద్మక్రాంతి, ఆగస్టు19(మాడుగుల):

మండల పరిధిలోని అవురు పల్లి గ్రామంలో మంగళవారం ఎల్లమ్మ బోనాలు అంగరంగ వైభవంగా జరిగాయి. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలు మహిళలు బోన మెత్తి ఊరేగింపు నిర్వహించారు. బోనాల ఊరేగింపులో డప్పు కళాకారులు, డోలు వాయిద్యాల నడుమ శివసత్తుల పూనకాలు, పోతురాజుల విన్యాసాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ప్రజలందరూ చల్ల గుండాలని మొక్కులు తీర్చుకున్నారు. ఎల్లమ్మ తల్లి కి భక్తి శ్రద్ధలతో భక్తులు పూజలు నిర్వహించారు.కోరిన కోర్కెలు తీర్చాలని మొక్కులు సమర్పించుకున్నారు. ఈ కార్యక్రమంలో కులస్తులు, బంధువులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సీనియర్లు జూనియర్ విద్యార్థులతో స్నేహపూర్వకంగా మెలగాలి

- కళాశాలలో ర్యాగింగ్ అన్న పదం వినపడకూడదు
- పిజెటీఎయు అసోసియేషన్ డాక్టర్ జి.గోవర్ధన్

పద్మక్రాంతి ఆగస్టు 19 (రాజేంద్రనగర్, ప్రతినిధి):

ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో సీనియర్లు విద్యార్థులు జూనియర్ విద్యార్థులతో స్నేహపూర్వకంగా మెలగాలని,కళాశాలలో ర్యాగింగ్ అన్న పదం వినపడకూడదని కళాశాల అసోసియేన్ డాక్టర్ జి.గోవర్ధన్ విద్యార్థులకు సూచించారు.యాంటీ ర్యాగింగ్ వారోత్సవాల్లో భాగంగా రాజేంద్రనగర్ లోని వ్యవసాయ కళాశాలలో ర్యాగింగ్ పై అవగాహన కార్యక్రమాన్ని మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమానికి రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ కు చెందిన సబ్ ఇన్స్పెక్టర్లు కిషోర్, రాజకుమార్, భాను ప్రకాష్ హాజరై ర్యాగింగ్ పాల్పడటం వల్ల విద్యార్థులపై తీసుకునే చర్యలు, వాటి నివారణ కోసం ఉన్న చట్టాలు, వాటికి విధించే శిక్షలు తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ర్యాగింగ్ కు పాల్పడితే జరిగే పరిణామాలపై విద్యార్థులకు వారు వివరించారు.ఈ అవగాహన కార్యక్రమానికి కళాశాలలోనీ వివిధ విభాగాధిపతులు, బోధన, బోధనేతర సిబ్బంది, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు, ఓ ఐ ఎస్ ఏ తదితరులు హాజరయ్యారు.ఈ అవగాహన కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు పోస్టర్ మేకింగ్, స్లొగన్స్ రైటింగ్, ఎస్సే రైటింగ్ వంటి అంశాలలో పోటీలు నిర్వహించి గెలిచిన వారికి బహుమతులు అందజేశారు.

(పద్మక్రాంతి,మిడ్జిల్): మిడ్జిల్ మండల కేంద్రంలో బోనాల పండుగలో బంగ్ల స్వాతి, లక్ష్మికాంత్ రెడ్డి దంపతులు, కూచూరు భీమ్ రెడ్డి పాల్గొన్నారు

రాజేంద్రనగర్ లోని పత్తి కుంట ను సందర్శించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

పద్మక్రాంతి ఆగస్టు 19 (రాజేంద్రనగర్, ప్రతినిధి):

రాజేంద్రనగర్ లోని పత్తి కుంట చెరువును రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పలు శాఖల అధికారులతో కలిసి మంగళవారం సందర్శించారు. రాబోయే వినాయక చవితి పండుగ, నిమజ్జనం ఏర్పాట్లపై అధికారులతో ప్రకాష్ గౌడ్ సమీక్షించారు. ఈ సందర్భంగా మునిసిపల్, పోలీసు, విద్యుత్తు అధికారులతో కలిసి ఆయన రాజేంద్రనగర్లోని నిమజ్జన స్థలమైన పత్తికుంట చెరువు వద్ద ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేపట్టాలన్నారు. నిమజ్జనం రోజున ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పోలీసు సిబ్బందిని, మున్సిపల్ అధికారులను, విద్యుత్ అధికారులను ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి చార్మినార్ జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి,రాజేంద్రనగర్ సర్కిల్ 11 ఇంచార్జ్ డిప్యూటీ కమిషనర్ సురేందర్ రెడ్డి, రాజేంద్రనగర్ డివిజన్ ట్రాఫిక్ ఏసిపి బాలాజీ, రాజేంద్రనగర్ డివిజన్ లా అండ్ ఆర్డర్ ఏసిపి టి శ్రీనివాస్, రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ కె. క్యాస్ట్రో, రాజేంద్రనగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ఓ సిహెచ్.రాజు, ఈఈ నరేందర్ గౌడ్ పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే యూరియా అమ్మాలి.

- మహబూబ్ నగర్ జిల్లా ఎస్పీ డి. జానకి ఐపీఎస్.
- జడ్చర్లలో యూరియా స్టాక్ పాయింట్ తనిఖీ.

పద్మక్రాంతి, ఆగస్టు 19, మిడ్జిల్ :

రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే యూరియా అమ్మాలని మహబూబ్ నగర్ జిల్లా ఎస్పీ డి. జానకి ఐపీఎస్ తెలిపారు. జడ్చర్ల పత్తి మార్కెట్లోని యూరియా స్టాక్ పాయింట్ను మహబూబ్నగర్ జిల్లా ఎస్పీ డి. జానకి ఐపీఎస్ తనిఖీ చేశారు. యూరియా ప్రభుత్వం నిర్ణయించిన ధరకే విక్రయాలు జరుగుతున్నాయా లేదా అనే అంశాలను ఎస్పీ పరిశీలించారు.

చెరువులను పరిశీలించిన జిల్లా ఎస్పీ డి.జానకి

భారీ వర్షాల కారణంగా నసుర్లాబాద్ చెరువు అలుగు ఆలుగెల్లిన కారణంగా జిల్లా ఎస్పీ డి.జానకి, ఐపీఎస్ స్వయంగా పరిశీలించారు.

గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా నసుర్లాబాద్ చెరువు అలుగు పారడంతో, నసుర్లాబాద్ వెళ్ళే రహదారిపై వరద నీరు ప్రవహిస్తోంది. ఈ పరిస్థితిని జిల్లా ఎస్పీ డి. జానకి ఐపీఎస్ స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రాకపోకలకు అంతరాయం జరగకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచనలు జారీ చేశారు. ఈపరిశీలనలో జిల్లా వ్యవసాయం శాఖ అధికారి వెంకటేశం, అధికారులు, బ్రాంచ్ సబ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,జడ్చర్ల సబ్ ఇన్స్పెక్టర్ జయప్రసాద్ పాల్గొన్నారు.

చందుపట్ల పీఏసీఎస్ గడువు పొడగించవద్దు

- అవినీతి ఆరోపణలపై విచారణ చేయండి
- కలెక్టరుకు వినతిపత్రం అందజేసిన రైతులు

యాదాద్రి భువనగిరి, ఆగస్టు 19 (పద్మక్రాంతి) :

భువనగిరి మండలం లోని 8 గ్రామాల పరిధిలో ఉన్న చందుపట్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పూర్తి అవినీతిమయమైందని పాలకవర్గం గడువు పొడగించ వద్దని కోరుతూ పలువురు రైతులు మంగళవారం కలెక్టర్ హనుమంతరావుకు ఫిర్యాదు చేసి అవినీతిపై పూర్తి విచారణ చేయాలని వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ భువనగిరి మండలం చందుపట్ల పీఏసీఎస్ చైర్మన్, సీఈవో, పాలకవర్గం గత రెండు సంవత్సరాలుగా రైతుల వద్ద వసూలు చేసిన అప్పు రూపాయలను బ్యాంకులో జమ చేయడం లేదని ఆరోపించారు. సహకార చట్టం నిభంధనలకు విరుద్ధంగా ప్రవర్తిస్తూ గత 5 ఏండ్లుగా రైతులకు ఋణాలను మంజూరు చేయకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. చైర్మన్ మందడి లక్ష్మి నర్సింహారెడ్డి ఎన్నికైన నాటి నుంచి అవినీతి ఆరోపణలతో పదవి నుంచి తొలగించ బడటం, తిరిగి కోర్టు స్టే తీసుకొని కాలం గడుపుతున్నారని ఆరోపించారు. గోదాముల నిర్మాణం, పెట్రోల్ బంకు ఏర్పాటులో అవినీతి, అవకతవకలకు పాల్పడి పదవి నుంచి తొలగించబడి తాత్కాలిక స్టేతో భద్రత లేని ప్రాంతాలలో ఏటిఎంల ఏర్పాటు చేస్తున్నారని అన్నారు. అవినీతి ఆరోపణలు, కోర్టు వివాదాలు ఉన్న పీఏసీఎస్ ల పాలక వర్గాల గడువు పొడగించ వద్దని తెలంగాణా ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలను పరిగణలోకి తీసుకొని చందుపట్ల పీఏసీఎస్ పాలక వర్గంపై మరొకసారి సమగ్ర దర్యాప్తు చేయాలని కోరారు. కార్యక్రమంలో చీర్క సురేష్ రెడ్డి తోటకూరి అశోక్, శ్రీకాంత్, ఆంజనేయులు, శ్రీనివాస్, మాణిక్యం రెడ్డి, భువనగిరి సిద్ధు, అనిల్ గౌడ్, కిశోర్ పలువురు రైతులు పాల్గొన్నారు.

ఆశా వర్కర్ల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

పద్మక్రాంతి, ఆగస్టు 19(యాచారం):

తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మంగళవారం యాచారం మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రి ముందు ధర్నా నిర్వహించి,వారి సమస్యలపై ఆసుపత్రి అధికారులకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పెండ్యాల బ్రహ్మయ్య, సిఐటియు మండల కన్వీనర్ ఎస్. చందు నాయక్ లు మాట్లాడుతూ..ఆశా వర్కర్లకు జూలై నెల పారితోషికాలు వెంటనే చెల్లించాలి. ఆగస్టు నెల పారితోషికాలు ఆలస్యం చేయకుండా గతంలో చెల్లించినట్లు సకాలంలో చెల్లించాలి. ఫిక్సిడ్ వేతనం రూ.18,000/-లు,2023 సెప్టెంబర్,అక్టోబర్ నెలల్లో రాష్ట్రవ్యాప్తంగా 15 రోజులు ఆశా వర్కర్లు నిరవధిక సమ్మె చేశారు. సమ్మె సందర్భంగా ఆనాటి ఉన్నతాధికారులు ఆశా యూనియన్ (సిఐటియు) రాష్ట్ర కమిటీతో జరిపిన చర్చలలో ఇచ్చిన కొన్ని నిర్దిష్టమైన హామీలను ఇప్పటికే అనేకసార్లు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చాము. గత ప్రభుత్వం ఆశా వర్కర్లకు ఇచ్చిన హామీలతో పాటు అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టోలో ఆశా వర్కర్లకు వేతనాలు పెంచుతామని, ఉద్యోగ భద్రత కల్పిస్తామని ఇచ్చిన హామీలను కూడా అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి అనేక విజ్ఞప్తులు చేశాము, సమస్యల పరిష్కారం కోసం కోరి వద్ద జరిగిన ధర్నాల సందర్భంగా రాష్ట్ర ఉన్నతాధికారులు రూ.50 లక్షల ఇన్సూరెన్స్ ఇస్తామని, మట్టి ఖర్చులు రూ.50 వేలు ఇస్తామని, రిటైర్మెంట్ బెనిఫిట్స్, సెలవులు ఇస్తామని, టార్గెట్స్ రద్దు చేస్తామని, ప్రమోషన్స్ కల్పిస్తామని నిర్దిష్టమైన హామీలు ఇచ్చారు. వెంటనే ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలి. పెండింగ్లో ఉన్న వేతనాలు చెల్లించాలి. లేని పక్షంలో ఆందోళన పోరాటాలకు సిద్ధం అవుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆశా వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ యాచారం మండల నాయకురాలు శోభరాణి, సుశీల ,నరసమ్మ ,లలిత, స్వాతి, పద్మ ,ఎల్లమ్మ, బాలామణి, సైదమ్మ, నాగమణి ,లక్ష్మి ,గిరిష, రమాదేవి ,గోవిందమ్మ, లలిత ,అస్మదవేగం, వైదేవి, అలవేలు, నరసమ్మ, బాలమ్మ ,పద్మ, మంజుల, రమాదేవి, సువర్ణ,అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.

పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాలు పాటించాలి.

- నిభంధనల ఉల్లంఘనపై కఠిన చర్యలు.
- కలెక్టర్ ఎం. హనుమంతరావు.

యాదాద్రి భువనగిరి, ఆగస్టు 19 (పద్మక్రాంతి):

రసాయన ఔషధ పరిశ్రమలు, ప్రమాదకర కర్మాగారాలలో పకడ్బందీగా భద్రతా ప్రమాణాలు పాటించాలని జిల్లా కలెక్టర్ ఎం. హనుమంతరావు అన్నారు. ఇటీవల వివిధ పరిశ్రమల్లో జరిగిన ప్రమాదాల వలన జరిగిన ప్రాణ నష్టం, ఆస్థి నష్టం పట్ల విచారం వ్యక్తం చేసిన ప్రభుత్వం పరిశ్రమల్లో యాజమాన్యాలు కట్టుదిట్టమైన బద్రతా చర్యలను పాటించేందుకు శ్రీకారం చుట్టింది. ఈ మేరకు కలెక్టరేట్లో మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లాలోని పలు పరిశ్రమల యాజమాన్యం ప్రతినిధులు, సంభందిత అధికారులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. రసాయన ఔషధ పరిశ్రమల్లో ఇటీవల చోటు చేసుకున్న ప్రమాదాల వల్ల ప్రాణ నష్టం కలిగించాయని, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా అన్ని బద్రతా చర్యలు చేపట్టాలన్నారు. భవిష్యత్తులో ప్రమాదాలు సంభవించకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం మొదటి దశ పరిశ్రమల తనిఖీలు నిర్వహించామని,బద్రత విషయంలో రాజీ పడకుండా నిరంతరం తనిఖీలు జరుగుతాయన్నారు. యాజమాన్యం ఏర్పాటు చేసిన పరిశ్రమల్లో డ్రయ్యర్లు, రియాక్టర్లు, ఇతర పేలుడు సంభందిత పానెల్స్ భద్రత కచ్చితంగా ఉండాలని ఆదేశించారు. అదేవిధంగా కార్మికులకు భద్రతపై శిక్షణా కార్యక్రమాలు నిరంతరం నిర్వహించాలని,కార్మికుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత నివ్వాలన్నారు. పరిశ్రమ, కంపనీ, కర్మాగారం ఏదైనా నిభందనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకోవడంలో వెనుకాడబోమని ఈ సందర్భంగా కలెక్టర్ హెచ్చరించారు. ఈసమీక్షలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) గోపి వీరారెడ్డి, ఆదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఏ. భాస్కరరావు, భువనగిరి రెవెన్యూ డివిజనల్ అధికారి ఎం. క్రిష్ణారెడ్డి, డిప్యూటీచీఫ్ ఇన్సపెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ శ్రీదేవి, అగ్నిమాపక శాఖాధికారి మధుసూధన రావు, పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ రవీందర్ సంభందిత అధికారులు పాల్గొన్నారు.

పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాలపై అధికారులు, ఆయా పరిశ్రమల యాజమాన్యాలతో సమీక్షిస్తున్న కలెక్టర్

RNI No : TELTEL/2022/85167
పద్మక్రాంతి
(వాస్తవాలు వెలుగులోకి) తెలుగు దినపత్రిక

సీపీఐ తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయండి

- సీపీఐ రంగారెడ్డి జిల్లా కౌన్సిల్ సభ్యుడు జె ఆనంద్ గౌడ్

పద్మక్రాంతి ఆగస్టు 19 (రాజేంద్రనగర్, ప్రతినిధి):

సీపీఐ తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయాలని సీపీఐ రంగారెడ్డి జిల్లా కౌన్సిల్ సభ్యుడు జె ఆనంద్ గౌడ్ పిలుపునిచ్చారు. ఈనెల 20, 21, 22వ తేదీల్లో మేడ్చల్ జిల్లా గాజులరామారంలో ఈ మహాసభలను జరుగుతున్నాయన్నారు. జయప్రదం చేయాలని మూడురోజుల జరిగే ఈ మహాసభలలో కేంద్రం లోని నరేందర్ మోడీ అవలంబిస్తున్న ప్రజా పోరాటవిధానాలపై చర్చించనునట్లు ఆయన తెలిపారు.

అక్రమంగా గంజాయి తరలిస్తున్న ముఠా అరెస్టు

పద్మక్రాంతి, ఆగస్టు 19, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా:

గంజాయి రవాణ చేస్తూ విక్రయాలకు పాల్పడుతున్న ఓ ముఠాను జిల్లా పోలీసులు మంగళవారం అరెస్టు చేసినట్లు వెల్లడించారు. వారి నుంచి 1.65 కిలోల గంజాయి, 3 సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అరెస్ట్ వివరాలను గద్వాల డీఎస్పీ వై.మొగులయ్య మంగళవారం విలేకరుల సమావేశంలో వెల్లడించారు. మహారాష్ట్రలోని సోలాపూర్, నుంచి రైలు ద్వారా తీసుకువచ్చి గద్వాల జిల్లాలో విక్రయిస్తున్నారు. గద్వాల, అయిజ పట్టణం తదితర ప్రాంతాలు, వ్యసనపరులైన యువకులు సరఫరా చేస్తున్నారు. ఆరు గ్రాముల పొట్లాలుగా మార్చి ఒక్కో పొట్లం రూ. 500 చొప్పున విక్రయిస్తున్నారు. పోలీసులకు పట్టుబడిన వారిలో షేరేలీ వీధికి చెందిన భాషా మియ్యా, అయిజకు చెందిన పూర్ణ అంబదాస్, చాకలి పరుశరాముడు గా గుర్తించారు. మహారాష్ట్రలో గంజాయిని కొనుగోలుచేసి గద్వాల జిల్లాలో వ్యసనపరులకు విక్రయాలకు పాల్పడుతున్నట్లూ తెలిసింది. గంజాయి విక్రయ ముఠా సమాచారం అందుకున్న గద్వాల టౌన్ ఎస్ఐ కల్యాణ్ కుమార్ పోలీస్ సిబ్బంది రంగంలో దిగారు. మంగళవారం ఉదయం గద్వాల రైల్వే స్టేషన్ బ్రిడ్జీ కిందా ముఠా సభ్యులను అరెస్ట్ చేసి 1.65 కిలోల గంజాయి, 3 సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. గంజాయి, మాదక ద్రవ్యాలను ఎక్కడైనా విక్రయించినా, వినియోగించినా స్థానిక పోలీసులకు తెలియజేయాలని డీఎస్పీ సూచించారు. కాగ నిందితులను పట్టుకోవడంలో సమర్ధవంతంగా విధులు నిర్వర్తించిన గద్వాల టౌన్ ఎస్ కళ్యాణ్ కుమార్, కానిస్టేబుల్ చంద్రయ్య, వీరేష్, కిరణ్ లను గద్వాల డీఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. ఈకార్యక్రమంలో గద్వాల సీఐ టంగుటూరి శ్రీను , గద్వాల టౌన్ ఎస్ఐ కల్యాణ్ కుమార్, పట్టణ రెండవ ఎస్ఐ సతీష్ కుమార్ రెడ్డి, పట్టణ మూడవ ఎస్ఐలు జహంగీర్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఫోటోగఫీ దినోత్సవం

పాపన్నపేట, ఆగస్టు. 19 (పద్మక్రాంతి)

మండల ఫోటో గ్రాఫర్స్,వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పొడ్చన్ పల్లి తండా కమాన్ దగ్గర శ్రీ దివ్య స్టూడియో వద్ద 186 ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా లూయిస్ జాక్వెస్ మాండే డాగ్యురే ఫోటోకు సభ్యులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పాపన్నపేట ఫోటోగ్రాఫర్స్ అధ్యక్షుడు నర్సాగౌడ్,ఉపాధ్యక్షుడు పుర్ర శ్రీకాంత్,దాసరి శ్రీకాంత్,శ్రీనివాస్, రాములు పాల్గొన్నారు.

ఆశా వర్కర్ల జులై నెల పారితోషికాలు వెంటనే చెల్లించాలి

- ఆశా వర్కర్లకు ఫిక్స్డ్ వేతనం 18 వేల రూపాయలు చెల్లించాలి
- నార్సింగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారిణికి వినతి పత్రం
- తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) డిమాండ్

పద్మక్రాంతి ఆగస్టు 19 (రాజేంద్రనగర్, ప్రతినిధి):

ఆశా వర్కర్ల జులై నెల పారితోషికాలు వెంటనే చెల్లించాలని, ఆగస్టు నెల పారితోషికాలు ఆలస్యం చేయకుండా గతంలో చెల్లించినట్లు సకాలంలోనే చెల్లించాలని ఆశ వర్కర్లకు 18 వేల రూ.లు ఫిక్స్ డ్ వేతనం చెల్లించాలనితెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) డిమాండ్ చేస్తుంది. ఈ సమస్యలు తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ఆశ వర్కర్స్ యూనియన్ నార్సింగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులకు మంగళవారం వినతి పత్రం సమర్పించారు.నార్సింగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ సత్య రత్న అందుబాటులో లేకపోవడంతో సిహెచ్ఓ కొండా. విమలకు వినతి పత్రం అందజేశారు.రాష్ట్రవ్యాప్తంగా పని చేస్తున్న ఆశ వర్కర్లకు జులై నెల వారితోషికం ఇంతవరకు రాకపోవడంతో ఆశ వర్కర్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వెలిబుచ్చారు. గతంలో ఆశా వర్కర్ల పారితోషికాలను ప్రతి నెల ముగింపు లోపే 30వ తేదీన చెల్లించేవారని కానీ ఇప్పుడు ఆలస్యంగా పారితోషికాలను చెల్లిస్తున్నారని ఆశ వర్కర్లు ఆరోపించారు. రాష్ట్రవ్యాప్తంగా ఆశ వర్కర్లకు 18 వేల రూపాయలను ఫిక్స్ వేతనం చెల్లించాలని కోరుతూ 2023 సెప్టెంబర్ అక్టోబర్ నెలలో రాష్ట్రవ్యాప్తంగా 15 రోజుల పాటు ఆశా వర్కర్లు నిరవధిక సమ్మె చేపట్టారని ఈ సందర్భంగా ఆశ వర్కర్లు గుర్తు చేశారు. కానీ ఇంతవరకు ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కారం కాకపోవడంతో పలుమార్లు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లిన ఫలితం లేదన్నారు. గత ప్రభుత్వం ఆశ వర్కర్లకు ఇచ్చిన హామీలతో పాటు అసెంబ్లీ ఎన్నికల్లో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టోలో ఆశా వర్కర్ల వేతనాలు పెంచుతామని ఉద్యోగ భద్రత కల్పిస్తామని ఇచ్చిన హామీలు కూడా అమలు చేయాలని ఆశా వర్కర్లు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆశ వర్కర్ల సమస్యల పరిష్కారం కై కోటి వద్ద ధర్నాలు చేపట్టిన సందర్భంగా ఉన్నత అధికారులు తమకు 50 లక్షల ఇన్సూరెన్స్ చెల్లిస్తామని, ఆశ వర్కర్లు చనిపోతే అంత్యక్రియలకు 50 వేల రూపాయలు చెల్లిస్తామని, రిటైర్మెంట్ బెనిఫిట్స్, సెలవులు ఇస్తామని, టార్గెట్స్ రద్దు చేస్తామని, ప్రమోషన్స్ కల్పిస్తామని, నిర్దిష్టమైన హామీలు ఇచ్చారని ఆశా వర్కర్లు తెలిపారు. కానీ ఇచ్చిన హామీలు ఇంతవరకు పరిష్కారం కాలేదని ఆశా వర్కర్లు ప్రభుత్వము తీరుపై తీవ్రంగా మండిపడ్డారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తమ డిమాండ్లన్నింటిని పరిష్కరించాలని లేనిచో భవిష్యత్తులో ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని ఆశా వర్కర్లు హెచ్చరించారు. వినతి పత్రం సమర్పించిన వారిలో ఆశా వర్కర్లు శంకరమ్మ, లత,సరిత, అంబిక, సౌభాగ్య, సుజాత, మహేంద్ర కుమారి, అనిత, సుకన్య, స్వప్న,పద్మావతి, జోష్న, జి. సుజాత,రమ, అరుణ తదితరులు పాల్గొన్నారు.

నానో యూరియాపై రైతులు మొగ్గు చూపాలి.

- రైతులకు సరిపడా యూరియా అందుబాటులో ఉంది.
- ఎరువుల గోదాములను ఆకస్మిక తనిఖీ
- కందుకూరు ఆర్డీఓ జగదీశ్వర్ రెడ్డి, సహాయ వ్యవసాయ సంచాలకులు శోభారాణి.

మహేశ్వరం, ఆగస్టు 19 (పద్మక్రాంతి ప్రతినిధి):

నానో యూరియాపై రైతులు మొగ్గు చూపాలని కందుకూరు రెవెన్యూ డివిజనల్ అధికారి జగదీశ్వర్ రెడ్డి, సహాయ వ్యవసాయ సంచాలకులు శోభారాణి రైతులకు విజ్ఞప్తి చేశారు. కడ్తాల్ మండలంలోని మైసిగండి గ్రామంలో వరి మరియు మొక్కజొన్న పొలాలను సందర్శించి నానో యూరియా వాడకం గురించి రైతులకు వివరించారు. మంగళవారం మనగ్రోమోర్ ఎరువుల గోదామును ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. యూరియా స్టాక్ ను, ఈపాస్ మెషీన్ ను పరిశీలించారు. రైతులకు సరిపడా యూరియా అందుబాటులో ఉందని యూరియా పట్ల ఎలాంటి ఆందోళన చెందవద్దన్నారు. రైతులకు అవసరం మేరకే యూరియాను అమ్మాలని అక్కడ ఉన్న స్టోర్ సిబ్బందిని ఆదేశించాలన్నారు. అక్కడ ఉన్న రైతులతో వారు మాట్లాడుతూ .. యూరియా నిల్వల గురించి రైతులు అపోహ చెందాల్సిన అవసరం లేదని, యూరియా సరిపడా అందుబాటులో ఉందని రైతులకు అవగాహన కల్పించాలని వ్యవసాయ అధికారులకు చెప్పారు. రైతులు నానో యూరియా వైపు మొగ్గు చూపాలని ఈకార్యక్రమంలో కడ్తాల్ మండల వ్యవసాయ అధికారి కవిత, వ్యవసాయ విస్తరణ అధికారులు కశ్యప్, శ్రీకాంత్, కేదార్ సింగ్, మన గ్రోమోర్ సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్రంలోని ప్రాజెక్టులకు జలకళ

- ప్రధాన జలాశయాల్లో గేట్లు ఎత్తివేత
- ప్రాజెక్టుల సందర్శనకు పర్యాటకులు రాక

హైదరాబాద్,ఆగస్ట్19(పద్మక్రాంతి):

తెలంగాణ రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలకు నదులు, కాలువులు పొంగిపోర్లుతున్నాయి. దీంతో ప్రాజెక్టులకు వరద పోటెత్తింది. ఈ మేరకు పలు ప్రాజెక్టుల గేట్లు ఎత్తి దిగువ ప్రాంతాలకు నీటి విడుదల చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆయా ప్రాజెక్టుల వద్ద పర్యాటకుల సందడి నెలకొంది. ఆ దృశ్యాన్ని చూడటానికి పర్యాటకులు పెద్ద సంఖ్యలో తరలి వెళ్తున్నారు. నాగార్జునసాగర్, శ్రీశైలం,జూరాల, తుంగభద్రసింగూరు వంటి ప్రాజెక్టులకు ప్రజలు తరలివస్తున్నారు. వివిధ ప్రాజెక్టులకు సంబంధించి నీటి విలువ వివరాలను తాజాగా అధికారులు వెల్లడించారు. శ్రీరాంసాగర్ ప్రాజెక్టులో 39 గేట్లు- ఎత్తివేసినట్లు- అధికారులు తెలిపారు. ప్రాజెక్టు నుంచి దిగవ భాగానికి 1.51లక్షల క్యూసెక్కుల నీటిని విడుదల చేసినట్లు- పేర్కొన్నారు. శ్రీశైలానికి 3.29 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉందని.. చెప్పారు. ఈ మేరకు శ్రీశైలంలో 10, సాగర్‌లో 26 గేట్లు- ఎత్తినట్లు- అధికారులు ప్రకటించారు. మంచిర్యాల ఎల్లంపల్లి ప్రాజెక్టు 35 గేట్లు- ఎత్తి, లక్షా 83 వేల క్యూసెక్కుల నీరు విడుదల చేపినట్లు- పేర్కొన్నారు. అలాగే నిర్మల్, కడెం ప్రాజెక్టు 2 గేట్లు- ఎత్తి, 16 వేల క్యూసెక్కుల నీరు విడుదల చేశారు. మహబూబ్ నగర్ పరిధిలోని జూరాల ప్రస్తుత నీటిమట్టం 317.370 మీటర్లకు చేరుకుందని చెప్పుకొచ్చారు.

మిడ్జిల్ లో ఘనంగా ఈదమ్మ బోనాలు.

పద్మక్రాంతి, ఆగస్టు 19, మిడ్జిల్:



మిడ్జిల్ లో ఈదమ్మ బోనాల సందర్భంగా జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి అమ్మవారిని దర్శించుకున్నారు. మండల కేంద్రంలోని కస్తూర్బా బాలికల విద్యాలయంలో విద్యార్థుల మౌలిక వసతులపై, వర్షాకాలంలో విద్యార్థుల ఆరోగ్యం, భద్రతపై ఎమ్మెల్యే సమీక్ష నిర్వహించారు. కేజీబీవీ పాఠశాలలో అవసరమైన సదుపాయాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. విద్యార్థుల కోసం అవసరమైన అన్ని సౌకర్యాలు త్వరితగతిన అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అలాగే వర్షాకాలంలో విద్యార్థుల ఆరోగ్యం, భద్రత పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

ఇందిరానగర్ కాలనీవాసుల మంచినీటి సమస్య పరిష్కరిస్తా

బీజేఎంసీ మాజీ డిప్యూటీ మేయర్ పూలపల్లి

పద్మక్రాంతి ఆగస్టు 19 (రాజేంద్రనగర్, ప్రతినిధి):

బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ 1వ వార్డు ఇందిరానగర్ కాలనీ వాసులు నీటి సమస్యను పరిష్కరిస్తానని మాజీ డిప్యూటీ మేయర్ గొల్లపల్లి రాజేందర్ రెడ్డి అన్నారు. తమ కాలనీలో మంచినీటి సమస్యతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కాలనీవాసులు మంగళవారం పూలపల్లి రాజేందర్ రెడ్డికి విన్నవించారు. ఇందుకు స్పందించిన రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.... మీ సమస్యను వెంటనే మున్సిపల్ కమిషనర్ శరత్ చంద్రతో చర్చించి మంచినీటి సమస్య పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సంతోష్ ముదిరాజ్, నాయకులు కుమార్ యాదవ్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని గొర్రెలు మృతి

పద్మక్రాంతి, ఆగస్టు 19, మిడ్జిల్:

మండలంలోని బోయిన్ పల్లి గ్రామం దగ్గర తెల్లవారుజమున కే. శ్రీనివాసులు తండ్రి కృష్ణయ్య, వయస్సు 27, మిడ్జిల్ మండలానికి చెంధిన 150 గొర్రెలను వేరే చోటుకు తరలిస్తుండగ జడ్చర్ల నుంచి కల్వకుర్తి వెళుతున్న ఒక గుర్తుతెలియని వాహనం నిర్లక్ష్యంగా, ఓవర్ స్పీడ్ తో గొర్రెలను డీ కొట్టింధి. ఈ ప్రమాధంలో దాదాపు 10 గొర్రెలు మృత్తి చెందాయి,మరో 20 గొర్రెలు వరకు గాయపడ్డాయి. శ్రీనివాసులు పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శివ నాగేశ్వర్ నాయుడు తెలిపారు.

వర్షాకాలంలో ప్రజలు జాగ్రత్తలు పాటించాలి.

- మిడ్జిల్ వైద్య అధికారి డా,శివకాంత్

పద్మక్రాంతి, ఆగస్టు 19, మిడ్జిల్:

మండలంలోని గ్రామాల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని మిడ్జిల్ ప్రాథమిక డాక్టర్ శివకాంత్ తెలిపారు. వర్షాకాలంలో చుట్టుపక్కల పరిసరాలకు శుభ్రంగా ఉంచుకుంటూ ఆరోగ్య విషయంలో నిర్లక్ష్యం చేయకూడదన్నారు.
అనారోగ్యంగా ఉంటే వెంటనే ప్రభుత్వ ఆస్పత్రిని సందర్శించి ప్రజలకు కావలసిన మందులు అందుబాటులో ఉన్నాయని పిల్లలని జాగ్రత్తగా చూసుకోవాలని చెప్పారు. వేడి నీరు తాగాలని సూచించారు. ఇంటి చుట్టూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. గర్భవతులు ఎలాంటి ఇబ్బందులు ఉన్న ఆశ వర్కర్లకు తెలియజేయాలని అన్నారు. చిన్నపిల్లల విషయంలో జాగ్రత్తగా గమనిస్తూ ఉండాలని పిల్లలకు గోరు వెచ్చటి నీళ్లు తాపించాలి అన్నారు.ఎక్కువగా జలుబు జ్వరం వెంటనే ప్రభుత్వాసుపత్రికి రావాలని సూచించారు.

38 లక్షల నిధులు శివగంగా కాలనీ రోడ్లకు మంజూరు చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

పద్మక్రాంతి ఆగస్టు 19 (రాజేంద్రనగర్, ప్రతినిధి):

బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఒకటో వార్డు శివగంగా కాలనీకి 38 లక్షల నిధులు శివగంగా కాలనీ రోడ్ల అభివృద్ధికి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మంజూరు చేశారు.గత కొద్ది రోజులుగా వర్షాలకు రోడ్లు తీవ్రంగా దెబ్బతినడంతో కాలనీవాసులు సమస్యను స్థానిక నాయకుడు హరీష్ గౌడ్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. ఇందుకు స్పందించిన ఎమ్మెల్యే బండ్లగూడ కార్పొరేషన్ కమిషన్ కి సిఫారసు లేక జారీ చేశారు. ఎమ్మెల్యే త్వరితగతిన రోడ్డు పనులు చేపట్టి ప్రజలకు ఎలాంటి అసౌకర్యం లేకుండా చూడాలని కమిషనర్ ఫోన్లో తెలియజేశారు. శాంక్షన్ చేయమని సిఫారసు లేఖను కాలనీ వాసులకు అందించారు.కాలనీ వాసులు సంతోషాన్ని వ్యక్తం చేస్తూ ..ఎమ్మెల్యేను శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు నరేందర్ రెడ్డి, వినయ్ కుమార్, విక్రాంత్ ,ఫిరోజ్, సంతోష్, మధు, కార్తీక్ ,ప్రశాంత్, నవీన్, శ్రీనివాస్ రెడ్డి, సునీల్ ,శివారెడ్డి మధు తదితరులు పాల్గొన్నారు.

RNI No : TELTEL/2022/85167
పద్మక్రాంతి
తెలుగు దినపత్రిక

ఎఐ ఆధారిత హనుమాన్ మూవీ

భారీ ఎత్తున నిర్మించేందుకు సన్నాహాలు

ఇప్పుడంతా పురాణాల కాలం నడుస్తోంది. పురాణాల ఆధారంగా చిత్రాలకు ఆదరణ పెరుగుతోంది. అలాగే ప్రపంచవ్యాప్తంగా ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) వినియోగం బాగా పెరుగుతోంది. –టెక్నాలజీ రంగం నుంచి హెల్త్, ఎడ్యుకేషన్, బిజినెస్, ఎంటర్‌టెయిన్‌మెంట్ తో పాటు–.. ముఖ్యంగా సినిమా పరిశ్రమలో ఏఐకి డిమాండ్ రోజు రోజుకు పెరుగుతోంది. కథలు రాయడం నుంచి విజువల్ ఎఫెక్ట్స్, యానిమేషన్ సన్నివేశాల వరకు ఏఐ ద్వారా సులభతరం అవుతుంది. ఇప్పటికే కొన్ని షార్ట్ ఫిల్మ్స్, యానిమేటెడ్ క్లిప్స్ మాత్రమే ప్రేక్షకుల ముందుకు రాగా, ఇప్పుడు బాలీవుడ్ నుంచి ఒక భారీ పూర్తి స్థాయి ఏఐ సినిమా రాబోతోందని మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. ఈ చిత్రం 'చిరంజీవి హనుమాన్'. పురాణాల్లో అత్యంత శక్తివంతమైన దేవుడిగా, భక్తుడిగా పేరుగాంచిన హనుమంతుని శౌర్యం, భక్తి, అద్భుత గాథను ఏఐ ఆధారిత యానిమేషన్ శైలిలో చూపించబోతున్నారు. ఇది సాధారణ మిథాలజీ సినిమా కాదు, అత్యాధునిక సాంకేతికతతో రూపొందించిన స్పెషల్ ప్రాజెక్ట్. హనుమంతుని ధైర్యం, భక్తి, సాహసాలను ఇప్పటివరకు స్క్రీన్‌పై చూడని విధంగా చూపించాలనే లక్ష్యంతో ఈ ప్రాజెక్ట్‌ని ప్రారంభించారట. ఈ ప్రాజెక్ట్‌ని బాలీవుడ్ ప్రముఖ నిర్మాతలు విక్రమ్ మల్హోత్రా, విజయ్ సుబ్రహ్మణ్యం సంయుక్తంగా నిర్మిస్తుండగా, విజువల్స్, గ్రాఫిక్స్, యాక్షన్ సన్నివేశాలను.. అంతర్జాతీయ స్థాయి టెక్నీషియన్లతో కలసి, ఏఐ సాఫ్ట్‌వేర్‌లను ఉపయోగించి, హనుమంతుని వ్యక్తిత్వాన్ని కొత్త కోణంలో చూపించబోతున్నారని టీమ్ వెల్లడించింది. ఇందులో భాగంగా ఇప్పటికే విడుదలైన ఫస్ట్ లుక్ పోస్టర్ ప్రేక్షకుల్లో భారీ అంచనాలను రేకెత్తించింది. అంతే కాదు ఈ చిత్రం వచ్చే ఏడాది హనుమాన్ జయంతి సందర్భంగా థియేటర్స్‌లో గ్రాండ్‌గా విడుదల కానుంది.

థామా హారర్ మూవీలో రష్మిక

స్త్రీ' 'భేదియా', 'ముంజ్యా' లాంటి హారర్ కామెడీ చిత్రాలను తెరకెక్కించిన బాలీవుడ్ టాప్ ప్రొడక్షన్ మాడ్‌డాక్ ఫిలిమ్స్ మరో క్రేజీ సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ హారర్ యూనివర్స్‌లో రాబోతున్న తాజా చిత్రం 'థామా'. ఈ సినిమాకు ఆదిత్య సర్పోత్దార్ దర్శకత్వం వహిస్తుండగా.. నేషనల్ క్రష్ రష్మిక మందన్నా, ఆయుష్మాన్ ఖురానా ప్రధనా పాత్రల్లో నటిస్తున్నారు. నవాజుద్దీన్ సిద్ధిఖీ విలన్ పాత్రలో నటించబోతున్నట్లు తెలుస్తుంది. ఈ సినిమా దీపావళి కానుకగా ప్రేక్షకుల ముందుకు రాబోతుండగా.. మూవీ నుంచి టీజర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. ఈ టీజర్ చూస్తుంటే.. అతీంద్రియ శక్తులతో కూడిన ఓ రొమాంటిక్ చిత్రంగా రాబోతున్నట్లు– తెలుస్తుంది. ఇక ఈ చిత్రంలో రష్మిక తడకా పాత్రలో కనిపించబోతుండగా.. ఆయుష్మాన్ ఖురానా అలోక్‌గా, నవాజుద్దీన్ సిద్ధిఖీ యక్షసాన్‌గా, పరేశ్ రావల్ రామ్ బజాజ్ గోయెల్‌గా కనిపించబోతున్నారు.

సందేశ సినిమాల్లో నారాయణమూర్తిదే పైచేయి

■ నటుడు బ్రహ్మానందం కితాబు

ఆర్.నారాయణమూర్తి స్వీయ దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'యూనివర్శిటీ– పేపర్ లీక్'. ఇది ఆగస్టు 22న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో టీమ్ ప్రెస్‌మీట్ నిర్వహించింది. ఈ కార్యక్రమానికి బ్రహ్మానందం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆర్.నారాయణమూర్తితో తనకున్న అనుబంధాన్ని పంచుకున్నారు. ఈరోజు మన దేశ విద్యావ్యవస్థ మారిపోయింది. అది ఎలా ఉంది అనే అంశంపై తమ్ముడు నారాయణమూర్తి రూపొందించిన గొప్ప చిత్రమిది. నాకు ఆయన 40 సంవత్సరాలుగా తెలుసు. నిరంతరం ప్రజల గురించే ఆలోచిస్తారు. ఈ సినిమా కూడా పేద ప్రజల కోసమే తీశారని అన్నారు. నారాయణమూర్తి ఎన్నో త్యాగాలు చేశారు. ఆయన జీవితం మీకు అంకితం. చివరిశ్వాస వరకూ మీకోసం కష్టపడుతూనే ఉండాలని కోరుకుంటున్నాను. ఇది ఎంతో అందమైన సినిమా. ఇందులో నిజాలుంటాయి.. బూతులు ఉండవు, జీవితపు లోతులుంటాయి. 'పెద్ద వాళ్లకు కావాలంటే నాలో అమ్మడానికి చాలా ఉన్నాయి.. కిడ్నీ కూడా ఉంది' అంటూ సాగే కొన్ని డైలాగులు వింటే హృదయం కదిలిపోయింది. ఈ సినిమాను అందరూ చూడాలి. అర్థం చేసుకోవాలి. సమాజం బరువు మోసే వ్యక్తి నారాయణమూర్తి. ఆయన ఒక శక్తి అన్నారు. నారాయణమూర్తి చేసినన్ని మంచి పనులు నేను చేయలేదు. చేస్తానో, లేదో కూడా తెలియదు. నాకు తెలిసినప్పటినుంచి ఆయన ఒకేలా ఉన్నారు. అవే చెప్పులు.. అదే ప్యాంటు–షర్ట్.. అదే ఆటో. ఒక్క సినిమా హిట్ అయితే ఈ రోజుల్లో మనం ఎలా ప్రవర్తిస్తున్నామో అందరికీ తెలుసు. 40 సంవత్సరాల కెరీర్‌లో ఎంతోమంది ఎన్నో ప్రలోభాలు పెట్టినా వాటికి తలొంచలేదు. నాకు వెంకటేశ్వరస్వామి అంటే ఇష్టం.. నారాయణమూర్తి అంటే ఇష్టం' అని అన్నారు. ఇక సినిమాను ఉద్దేశిస్తూ.. ఈ దేశాన్ని మళ్లీ బడిలో వేయాలి అని బ్రహ్మానందం చెప్పారు. నారాయణమూర్తి మాట్లాడుతూ.. 'తెలుగు చిత్ర పరిశ్రమలో బ్రహ్మానందం మహానటుడు, మహా జ్ఞాని. అన్నిటికీ మించి మాస్టారు. అందుకే ఈ సినిమాను ఆయనకు చూపించాను. ఆయన వెంటనే నా విజ్ఞప్తిని మన్నించి 'యూనివర్సిటీ'ని చూశారు. నన్ను ఆశీర్వదించారు. ఆయన స్పీచ్ వింటుంటే నాకు ఆనందబాష్పాలు ఆగలేదు' అంటూ భావోద్వేగానికి గురయ్యారు.

థగ్ లైఫ్ ఫలితం.. నాన్నను దెబ్బతీయదు

నటి శృతి హాసన్ కామెంట్స్

అగ్ర హీరోల సినిమాల్లో నటిస్తూ శ్రుతిహాసన్ హిట్‌లను సొంతం చేసుకుంటున్నారు. తాజాగా 'కూలీ' సినిమాతో ప్రేక్షకులను పలకరించి ఆకట్టుకున్నారు. ఇటీవల విడుదలైన ఈ చిత్రం విజయాన్ని అందుకుంది. ఈసందర్భంగా హాలీవుడ్ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో శ్రుతి తన తండ్రి కమల్‌హాసన్ గురించి పలు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఆయన ప్రభావం తనపై ఎంతో ఉందన్నారు. నేను కమల్ హాసన్ కుమార్తెగా పరిచయ–ంమయ్యాను. కాబట్టి నాపై ఆయన ప్రభావం చాలా ఉంటుంది. నా నటనను ఆయన యాక్టింగ్‌తో పోలుస్తుంటారు. కానీ దానివల్ల నేనెప్పుడూ ఇబ్బంది పడలేదు. ఆయన ఎప్పుడూ నావెంట ఉండడం నా అదృష్టంగా భావిస్తాను. ఇండస్ట్రీలోని ఎంతోమందిలో ఆయన స్ఫూర్తి నింపారు. నాన్న నుంచి ఎన్నో పాఠాలు నేర్చుకోవచ్చు. ఎంత ఎదిగినా ఒదిగిఉండాలని ఆయన దగ్గర నుంచే నేర్చుకున్నాను' అని తెలిపారు. ఇక కమల్ హాసన్ నటించిన 'థగ్‌లైఫ్' మిశ్రమ ఫలితాలను సొంతం చేసుకున్న విషయం తెలిసిందే. దీనిపై శ్రుతిహాసన్ మాట్లాడుతూ.. బాక్సాఫీస్ నంబర్లు కమల్‌హాసన్‌ను ప్రభావితం చేయలేవని తెలిపారు. 'పదేళ్ల క్రితం ఇండస్ట్రీలో ఈ నంబర్ల ప్రస్తావన ఉండేది కాదు. మా నాన్న తన సొంత డబ్బు పెట్టి సినిమా తీసిన సందర్భాలు కూడా ఉన్నాయి. ఆయనది నంబర్ల గురించి ఆలోచించే మనస్తత్వం కాదు. వాటి గురించి పట్టించుకోకుండా తన పని తాను చేసుకుంటారు' అని శ్రుతి హాసన్ వివరించారు.

కాంతారా నుంచి కులశేఖర పాత్ర పరిచయం

కన్నడ నటుడు రిషభ్ శెట్టి స్వీయ దర్శకత్వంలో తెరకెక్కుతున్న తాజాచిత్రం 'కాంతార చాప్టర్ –1బ్లాక్ బస్టర్ మూవీ'కాంతార' సినిమాకు ప్రీక్వెల్ గా ఈ సినిమా రాబోతుంది. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం అక్టోబర్ 2న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి ప్రమోషన్స్ షురూ చేశారు మేకర్స్. ఇందులో భాగంగా ఇప్పటికే కథానాయిక రుక్మిణి వసంత్‌ని పరిచయం చేసిన చిత్రయూనిట్ తాజాగా మరో కీలక పాత్రను పరిచయం చేసింది. ఈ సినిమాలో బాలీవుడ్ నటుడు గుల్షన్ దేవయ్య కులశేఖర పాత్రలో కనిపించబోతున్నట్లు ప్రకటించారు. ఈ పోస్టర్ చూస్తుంటే గుల్షన్ ఇందులో విలన్‌గా కనిపించబోతున్నట్లు– తెలుస్తుంది. హోంబాలే ఫిల్మ్స్ పతాకంపై విజయ్ కిరంగదూర్ ఈ చిత్రాన్ని నిర్మిస్తుండగా.. అజ్నీశ్ లోకనాథ్ సంగీతం అందిస్తున్నారు. ఇక ఈ చిత్రాన్ని కన్నడతో పాటు– తెలుగు, హిందీ, తమిళం, మలయాళం, బెంగాలీ, ఇంగ్లిష్ భాషల్లో విడుదల చేయనున్నారు.

కమల్, రజనీలతో లోకేశ్ మల్టీస్టారర్ మూవీ

కూలీ సినిమాతో సూపర్ హిట్‌ని అందుకున్న దర్శకుడు లోకేష్ కనగరాజ్ మరో క్రేజీ ప్రాజెక్ట్‌ని ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు– తెలుస్తుంది. ఇప్పటికే నటుడు కార్తీతో ఖైదీ 2 సినిమాను లైన్‌లో పెట్టిన లోకేష్.. ఈ సినిమా కంటే ముందే మరో బిగ్ ప్రాజెక్ట్‌ను తెరకెక్కించబోతున్నాడని సమాచారం. సూపర్ స్టార్ రజనీకాంత్, లోకనాయకుడు కమల్ హాసన్‌లతో కలిసి కలిసి లోకేష్ ఒక భారీ మల్టీస్టారర్ చేయ–ంబోతున్నట్లు– కోలీవుడ్ మీడియాలో వార్తలు వస్తున్నాయి. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. ఇద్దరు వయసు మళ్లిన గ్యాంగ్‌స్టర్ల కథ అని తెలుస్తుంది. ఇద్దరు లెజెండరీ నటుల ఇమేజ్‌కు తగ్గట్టుగా లోకేష్ కనగరాజ్ ఈ కథను సిద్ధం చేశాడని.. ఈ కథకు ఇద్దరు హీరోలు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని సినీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఇక ఈ చిత్రాన్ని కమల్ హాసన్ సొంత నిర్మాణ సంస్థ అయిన రాజ్ కమల్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్ నిర్మించనుందని సమాచారం. దీనికి సంబంధించి త్వరలోనే ప్రకటన రాబోతుంది.

Printed, Published and Owned by Ganji. Venkatesh, Printed At Nandini Printers H.NO . 3-29, Mankhal Village, Tukkuguda Muncipalty, Maheswaram Mandal, Ranga Reddy District - Pin Code 501359 And Published From H.NO. 3-29, Mankhal Village, Tukkuguda Muncipalty, Maheswaram Mandal, Ranga Reddy District - Pin Code 501359 Telangana State. Editor Ganji Venkatesh
RNI NO: TELTEL /2022/85167, Phone NO 9705347284, Email ID:Padmakranthi2022@gmail.com.